స్థాపితము 1925 రిజిస్టర్డు నెం A— 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 20 : : హైద్రాబాద్, శనివారం 21-1-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

యూనిటీ ఫ్రంట్ సంతకాల ఉద్యమం

హైద్రాబాద్, జనవరి 20: కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని జరిపించుటకు రిక్విజిషన్ ఇవ్వ యూనిటీ ఫ్రంట్ వారు సంతకాల ఉద్యమాన్ని తీవ్రంగా జరుపుతున్నారు.

ఇది ముఖ్యమంత్రి లేక మరే వ్యక్తికీ వ్యతిరేకంగా సంకల్పించినది కాదని పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మింప చేయ దలుస్తున్నామని ఫ్రంట్ వారు అంటున్నారు. వారి దృష్టిలో ఇప్పటి కార్యవర్గం ఒక్క గ్రూపుకే చెందినదట. ఇప్పటివరకు వీరు 148 సంతకాలు సేకరించారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ బలం 298.

ఆదిలాబాద్ తాలూకాలో కమ్యూనిస్టుల బలం తుడిచివేత

69 గ్రామ పంచాయత్‌లలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం

ఆదిలాబాద్, జనవరి 20; ఆదిలాబాద్ తాలూకాలోని 69 గ్రామ పంచాయత్‌లలో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులే మెజారిటీగా వచ్చారు. ఐదు పంచాయత్‌లలో మాత్రమే కమ్యూనిస్టులు బలపరచిన అభ్యర్థులు మెజారిటీగా వచ్చారు. ఒక కాజర్లలో తప్ప ఈతాలూకాలో పంచాయత్ ఎన్నికలు పూర్తి అయినవి. క్రితం ఎన్నికలలో ఈతాలూకాలో కమ్యూనిస్టులదే పైచేయిగా ఉండెను.

భారతదేశానికి నేడే బ్రిటిష్‌రాణి రెండవ ఎలిజబత్ ఆగమనం

భారతదేశంలో 24 రోజుల పర్యటనపై నేడు ఢిల్లీకి చేరుకుంటున్న బ్రిటిష్ రాణి ఆమె భర్త.

ఢిల్లీలో స్వాగతానికి పెద్ద పెట్టున సన్నాహాలు

మనదేశంలో 24 రోజుల మకాం; వివిధ కార్యక్రమాల ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 20

బ్రిటిష్‌రాణి రెండవ ఎలిజబత్ ఆమెభర్త ఫిలిప్ భారతదేశంలో 24 రోజుల పర్యటనకై వస్తున్నారు. వీరు 21వ తేదీ ఉదయం 11 గంటలకు పాలం విమానాశ్రయంలో దిగుతారు.

బ్రిటిష్ రాజ దంపతులకు ఘన స్వాగతం ఇవ్వడానికి ఢిల్లీలో ఘనమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొన్ని వారాలపాటు భారతరాజధానీ నగరం హడావిడిగా ఉంటుంది. అన్ని వీధులూ వేలాది రంగు రంగుల పతాకాలతో అలంకరింపబడుతున్నాయి. రోడ్లపై కూడలులలో ఆర్చీలు నిర్మింపబడుతున్నాయి. భారతదేశాన్ని సందర్శిస్తున్న బ్రిటిష్ పరిపాలకులలో ఈమె రెండవవారు. ఏబది సంవత్సరాల క్రితం 1911 లో ఈమె పితామహుడు ఐదవ జార్జి భారతదేశం వచ్చారు. ఐతేఅప్పుడు ఆతని రాకలోను ఇప్పుడు రెండవ ఎలిజబత్ రాకలోను భేదం ఉన్నది. ఈమె స్వతంత్ర భారతాన్ని స్నేహ అభిమానాలతో సందర్శిస్తున్నది.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జనవరి 25, 26 తేదీలలో మొగల్ గార్డెన్స్‌లో రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఎలిజబత్ రాణికి సన్మానాలు ఏర్పాటుచేశారు. ఈరెండురోజులచేసే విందుకు 14 వేల అతిథులు హాజరవుతారు రోజూ అరగంటసేపు ఈమెకు అతిథులు పరిచయము చేయబడగా మిగతా అరగంట విందుకువచ్చే అతిథుల పరామర్శించడంలో గడుపుతుంది.

సిల్కు వస్త్రముపై బంగారులక్షరాలతో వ్రాయబడ్డసన్మాన పత్రాన్ని ఢిల్లీ మేయర్ ఎలిజబత్‌కుసమర్పిస్తాడు ఈమెకు బహూకరించడానికి ప్రత్యేకంగా తయారుచేయించబడిన 27 అంగుళాల పొడవుగల దంతపు ఖుతుబ్ మినార్ బొమ్మను స్వీకరిస్తారు దీనిని భగత్‌ఖీమ్‌సేన్ అను పెద్దశిల్పకారుడుచే తయారుచేయించారు. రిపబ్లిక్ దినం నాడు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ వెంట వారి అధికార వాహనంలో రాజవీధులగుండా వందనస్వీకారస్థలానికి ఎలిజబత్ రాణి వెళ్ళుతారు ఈమె రిపబ్లిక్ దినపరేడ్‌ను తిలకిస్తుంది.

బ్రిటిష్ రాణి ఆమె భర్త లండన్‌కు తిరిగి చేరుకుంటారు. బ్రిటిష్‌రాజ దంపతులు ప్రయాణం చేస్తున్న విమానం అక్రోటిరి(సైప్రస్)లో మాత్రం నూనె నింపుకుంటుంది రేపు ఉదయం ఢిల్లీ చేరుతుంది.

పశ్చిమపాకిస్తాన్‌నందలి హిందూమతస్థలాలు

ప్రభుత్వ రక్షణ పొందగలవని గవర్నర్ హామీ

అమృత్‌సర్, జనవరి 21

పశ్చిమ పాకిస్తాన్ నందలి సిక్కు, హిందూమత స్థలాలకు ప్రభుత్వము రక్షణ కలిగించి వాటి పవిత్రతను కాపాడగలదని నిన్ననిచట ఒక బహిరంగ సమావేశములో మాట్లాడుచు పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ మలిక్ అమీర్ మహమ్మద్ హామీ ఇచ్చారు.

సరిహద్దు వివాదము పరిష్కారమైనందుకు శ్రీ మహమ్మద్ సంతోషము ప్రకటిస్తూ రెండు దేశాలమధ్య సత్సంబంధాలను కలిగించుటకై నెహూర్రీ, అయూబ్‌లు విషయాలను పరిష్కరించినందుకు వారి నభినందించారు, భారత పాకిస్తాన్ పశ్చిమ సరిహద్దు వివాదం పరిష్కృతమైంది. ఇతర వివాదాలు కూడ ఇట్లే పరిష్కృతం కావాలని ఆయన కాంక్షించారు.

మొబుటుకు బెల్జియం సహాయం

లియోపాల్డువిల్లే, జన 20

కల్నల్ మొబుటు విలువుపై కాంగో సైన్యాలకు శిక్షణఇచ్చేందుకు బెల్జియం సైనికాధికారుల తొలి బృందం ఇక్కడికి వచ్చింది. బ్రాజ్‌విల్లికి 70మంది బెల్జియన్ సైనిక అధికారులు చేరారు.

జైపూర్ అడవుల్లో పులి వేట

బ్రిటిష్ రాజదంపతుల వేడ్కకై

లండన్, జన 20

ఎలిజబత్ రాణి ఆమె భర్త ఫిలిప్ తమ భారతదేశ పర్యటనలో పులివేటలో పాల్గొనడం కేవలం ప్రేక్షకులవలెనే నని బకింగ్ హామ్ ప్యాలెస్ ప్రతినిధి స్పష్టంచేశారు. మహారాజా జైపూర్ ఈ పులివేటను ఏర్పాటుచేస్తున్నారు. జనవరి 23 మరియు 24 న సవాయి మాధవపూర్ అడవిలో ఈవేట నిర్దేశింపబడినది.

అడవిలోపులి తిరిగే ప్రదేశములో చప్పుళ్లతో పులులుతేవ గొట్టబడుతవి. పులికి ఆహారంగా చచ్చినజంతువు ఉంచబడుతుంది. ఈ వేటకృత్యాన్ని ఆక్షేపిస్తూ 6 రోజులపాటు ఉపవాసదీక్షకు పూనుకొంటామని ఒకఅహింసా ప్రచారసంస్థ తెలిపినదన్న వార్తపై బకింగ్‌హామ్ ప్యాలెస్ ప్రతినిధి తాము ఈవిషయాన్ని ఎరుగమన్నారు.

వలసదేశాల ప్రజల పోరాటం

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయం

మాస్కో, జన 20

సామ్రాజ్యవాద వలసతత్వ బానిసబంధాలనుండి విముక్తి కొరకు పోరాటాన్ని సాగించే దేశాల ప్రజలకు సహాయం చేయడం తమ విధియుక్త ధర్మంగా సోవియట్ ప్రజలు తలుస్తారని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రకటించినది.

బ్రిటిష్‌రాణి ఏనుగు సవారి

న్యూఢిల్లీ, జన 20

బ్రిటిష్ రాణి రిపబ్లిక్ దినోత్సవంలోగా ఢిల్లీనుండి జైపూర్‌కు వెళ్ళి గ్రామీణ భారతాన్ని సందర్శిస్తుంది. ఏనుగుపై ఎక్కుతుంది: సాపైమాధోపూర్ వద్ద పులివేటను చూస్తుంది.

అమెరికా స్వాతంత్ర్య పరిరక్షణ కెట్టిత్యాగమైనా చేయగలదు

నేడే అధ్యక్ష పదవిని స్వీకరించిన జాన్ కెన్నడి ఉద్ఘాటన

వాషింగ్టన్, జనవరి 21

యునైటెడ్ స్టేట్సు 35 వ అధ్యక్షుడుగా జాన్ కెన్నడీ నేడు ప్రమాణస్వీకారాన్ని చేశారు.

ఎనిమిది సంవత్సరాలు అధికారంలో ఉండి నేడు వైదొలగుతున్న ఐసెన్‌హోవర్ యు. ఎస్. ప్రధాన న్యాయమూర్తి కెన్నడీచే ప్రమాణ స్వీకారం చేయిస్తుండగా తిలకించాడు.

దారిద్ర్య, యుద్ధ, వ్యాధి, పీడనములనుండి మానవాళిని రక్షించుటకు నిరంతర కృషి చేయ అమెరికా నూతనాధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడి నేడు దీక్ష వహించారు.

కెన్నడి తన ప్రారంభ అధ్యక్ష ఉపన్యాసములో అమెరికా ప్రజలు ఐకమత్యము, త్యాగశీలత కలిగియుండాలని కాంక్షిస్తూతనప్రభుత్వము ప్రపంచమందు స్వాతంత్ర్య పరిరక్షణకు ఎట్టి త్యాగమైనా చేయగలదని ప్రకటించారు

విదేశీ విధాన సమస్యలకే మిక్కిలి ప్రాధాన్యం ఇచ్చిన ఒకఉపన్యాసంలో ప్రపంచ వినాశమునకు భయహేతువైన అణుశక్తిని అంతర్జాతీయ సమితి అధీనంలోకి తేవాలను నూతన శాంతి ప్రయత్నమునకు కమ్యూనిస్టు రాజ్యాలు సహకరించాలని కోరారు కాని కమ్యూనిస్టులను అసామర్థ్యము వల్ల పురికొల్పుచున్నట్లు భావించకూడదని అమెరికా, దాని స్నేహదేశ ప్రజలను జాన్ కెన్నడి హెచ్చరించారు.

ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర ఖండములన్నీ ఏకముకావాలని, అట్టి ప్రపంచమే సమస్త మానవాళికి సుఖప్రద జీవితాన్నివ్వగలదని జాన్ కెన్నడి అన్నారు.

నూతనాధ్యక్షులు తమ ఉపన్యాసమును ఈ విధంగా ప్రారంభించారు.

"ప్రస్తుతము ప్రభుత్వమును స్వీకరించుచున్న అమెరికా దేశ నవీన సంతతి మానవహక్కులను వారికి దక్కకుండా చేయుటను చూడలేదు. సహించదుకూడ. మమ్ము మంచివారని భావించుదేశమైనా, చెడువారని భావించు దేశమైనా, ఎట్టిదైనా సరే మేము స్వాతంత్ర్య పరిరక్షణకై ఎట్టి త్యాగమైనా చేయుటకు, ఎట్టికష్టమైనా సహించుటకు, ఎట్టిభారమైనా వహించుటకు, స్నేహితులకు సహాయ పడుటకు, శత్రువుల నెదరించుటకు సిద్ధమేనని గ్రహించాలి."

సైనిక శక్తిని అందగానుంచుకొని శాంతికై కృషి చేయుటకు జాన్ కెన్నడి ఒక పద్ధతిని ప్రకటించారు.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను అమెరికా దేశవిప్లవ సమయమందలి పరిస్థితులతో పోలుస్తూ మన తాతముత్తాతలు ఆనాడు చేసిన విప్లవములే నేడు ప్రపంచమంతా అగుపించు చున్నవని, మానవ హక్కులు ప్రభుత్వదయవలన కాక భగవంతుని వలన లభించినవని వారునమ్మి తమ హక్కులకై పోరాటములు సాగించు చున్నారని నూతనాధ్యక్షులు అన్నారు.

అమెరికాతో సంబంధము ఉన్న రాజ్యాలు నమ్మకమైన స్నేహితులుగా సర్వదా సహకరిస్తూ ఐకమత్యము కలిగియుండుటకుదీక్షగొనాలని, అలాకాక తలకో దారి త్రొక్కిన శత్రువుల నెదుర్కొనుట దుష్కరమగునని, ఒక విధమైన వలసరాజ్యతత్వాన్ని నిర్మూలించినూతనముగాస్వాతంత్ర్యం ప్రకటించబడిన దేశాలలో ఇంకో విధమైన వలసరాజ్య తత్వాన్ని ప్రవేశపెట్టగూడదని ఆయన చెప్పారు

తటస్థ రాజ్యాల విషయం ప్రస్తావించి అమెరికా వాటి సహకారము నెప్పుడూ ఆశించలేదని జాన్ కెన్నడి తెలిపారు. అమెరికా అభివృద్ధి చెందని దేశాలకు సర్వదా సహాయపడగలదు స్వతంత్ర జాతి వీరవారికి సహాయము చేయకున్న ధనికులైన కొందరినికూడ రక్షించలేదని కెన్నడి ప్రకటించారు

దారిద్ర్యనిర్మూలనకు చేయు కృషిలో పశ్చిమ దేశాలు అమెరికాకు సంపూర్ణ సహకార మివ్వాలని కెన్నడి అభ్యర్థించుటే కాక అమెరికాలో ఎట్టి దురాక్రమణనైనా ఎదిరించుటకు తోటి రాజ్యాలకు సంయుక్త రాష్ట్రి అండదండ లుండగలవని స్పష్టంచేస్తూ అమెరికా తనపై ఇతరుల అధికారాన్ని ఎప్పుడూ సహించదని కెన్నడి ఉద్ఘాటించారు.

నెహూర్రీ-నూన్ ఒడంబడిక ఫలితం

10 వేలమంది నిరాధారులు

ఫజిల్కా, జన 20

10వేలమందికి ఆధారభూతులైన 800 మంది రైతులు నెహూర్రీ-నూన్ ఒడంబడికప్రకారం 14గ్రామాలను పాకిస్తాన్‌కు మార్చినందున నిరాధారులయ్యారు. వీరిలో 25గురు భూమికి బదులుభూమిఇవ్వాలని, మిగతావారు భూమివిలువ ఇవ్వాలని ప్రభుత్వము నభ్యర్థించారు. చట్టప్రకారంభూవిలువ నిర్ణయించి వారికి నష్టపరిహారంగా విలువపై 15రెట్లు ఇవ్వబడును.

లావోస్ పరిస్థితి

వియంటేన్, జన 20

లావోస్‌లో వామపక్ష దళాలు ఆక్రమించుకొన్న ప్రాంతాలకు రష్యన్ టెక్నిషియన్‌లువచ్చి తిరుగుబాటు దళాలకు ఆయుధాల సరఫరా చేస్తున్నారని లావోస్ ప్రభుత్వ వర్గాలు తెలుపుతున్నాయి.

పశ్చిమ బెంగాలు శివ ప్రణాళిక

కలకత్తా, జన 20

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మూడవ ప్రణాళికకై రు 341 కోట్ల వ్యయంతో కూడుకున్న స్కీములను సిద్ధ పరచిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ బి సి. రాయ్ తెలిపాడు

బెల్జియన్‌ల అరెస్టు

లియోపాల్డువిల్లే, జనవరి 20

పదవీచ్యుతం చేయబడిన కాంగో ప్రధాని లుముంబా బైస్‌విల్లిను డికటాంగాకు మార్చబడినందుకు ప్రతీకారంగా స్టేన్లివిల్లిఅధికారులు ముగ్గురు స్త్రీలతోసహా పన్నెండుమంది బెల్జియనులను అరెస్టుచేశారు. సమితి ప్రతినిధి దయాళ్ వీరి విడుదలను కోరుతూ స్టేన్లివిల్లి అధికారులకు లేఖ వ్రాశారు.

నేడుప్రారంభమయే క్రికెట్ పోటీ

దక్షిణ మండల జట్టు వివరాలు

హైద్రాబాద్, జనవరి 20

రేపటినుండి ఫతేమైదాన్‌లో పాకిస్తాన్ క్రికెట్‌జట్టుతో మూడురోజుల పాటు ఆడే దక్షిణమండల టీములో నాల్గుమార్పులు జరిగాయి. మద్రాస్ ఎడమచేయి ఆటగాడు ఎ.జి. మిల్‌ఖా సింగ్ లేదు అబ్బాస్ అలీబేగ్ ఇంగ్లాండులో చదువునిమిత్తం వెళ్ళాడు. మద్రాస్ స్లోలెగ్ స్పిన్నర్ వి. వి. కుమార్, మైసూర్ రాష్ట్రపు కస్తూరి రంగన్ గూడా ఇప్పుడు జట్టులో చేరడంలేదు. అందువల్ల దక్షిణమండల టీము ఈవిధంగా ఉంటుంది:-

సి.డి. గోపినాథ్ (క్యాప్టెన్) ఎ.జి. కృపాల్‌సింగ్, ఎం. ఎల్. జైసింహా, హామీద్ అహ్మద్, ఆసిఫ్ ఇక్బాల్ రజ్వీ, పి.ఆర్. అశోక్‌ఆనంద్, ఆలిదలి. వెంకటేశ్ (వికెట్‌కీపర్) ప్రభాకర రావు, విశ్వనాథ్, సుబ్రహ్మణ్యం పన్నెండవ ఆటగాడు వెంకటరమణ మూర్తి రిజర్వులో:- భాస్కర్, షహీద్‌యార్ ఖాన్ పాకిస్తాన్‌టీము రేపు ప్రకటించబడుతుంది. ఆట సమయాలు ఉదయం 10-45నుండి 12-45 మధ్యాహ్నం 1-45 నుండి 3-45 మళ్ళీ 4-05 నుండి 5-05.

అంపైర్స్ వి. ఎస్. చిట్నిస్, మహ్మద్‌యూనస్ సౌత్‌జోన్ టీము హైద్రాబాద్‌లో పాకిస్తాన్‌జట్టుతో ఇప్పుడు రెండవమారు ఆడుతున్నది. 1952లో పాకిస్థాన్‌తో దక్షిణమండలం జట్టు ఆడింది.

వెనుకబడిన వర్గాలకై ప్రత్యేకించబడిన ధనం

రాష్ట్రాలకు రు. 30 80 లక్షల పంపకం

న్యూఢిల్లీ, జనవరి 21

వెనుకబడిన తరగతుల సంక్షేమానికై రెండవ ప్రణాళికలో ప్రత్యేకించబడి ఇంకా ఇవ్వబడనట్టిరూపాయలను కేంద్రం రాష్ట్రాలకు పంపిణీ చేసింది. ఈ ప్రణాళికా కాలంలో ఇంకా వెనుకబడిన తరగతులకై రు. 145.98 లక్షలు ఖర్చుచేయబడవలసి ఉన్నాయి. కేంద్ర హోంమంత్రాలయం ఇప్పటివరకు ఈ వర్గాలకై వివిధ రాష్ట్రాలకు కేంద్ర పరిపాలిత ప్రాంతాలకు రు. 115.16 లక్షలు ప్రత్యేకించింది. కావున ఇప్పుడు మిగతా రు 30.80 లక్షలు ఇవ్వబడగలవు. ఈ మొత్తం షెడ్యూల్డు తెగలు షెడ్యూల్డుకులాల విద్యార్థులకై సెకండరీ అనంతర స్కాలర్‌షిప్‌లకు ఇవ్వబడగలవు

ఈ వెనుకబడిన వర్గాలకై గత కొన్ని సంవత్సరాలుగా సాలీనా రు. 120 లక్షలు ఖర్చు చేయబడుతున్నది. రెండవ ప్రణాళికలో ఈ వర్గాలకై కేటాయించబడిన మొత్తం రు 80 కోట్లు.

హత్యకేసులో శిక్ష కొట్టివేత

హైదరాబాద్, జనవరి 20

న్యాయమూర్తులు పి. సత్యనారాయణరాజు, హెచ్. ఎ అయ్యంగార్‌లతో కూడుకొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి ఒక హత్య కేసులో గుంటూరు సెషన్స్ జడ్జి తుమ్మల బాపయ్యకు విధించిన మరణ దండనను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు.

దిగువ కోర్టు వల్లభస్వామి నరసింహారావుకు విధించిన యావజ్జీవ శిక్ష మరో ముగ్గురికి విధించబడిన 9 నెలల కఠినశిక్షనుగూడా కోర్టువారు కొట్టివేశారు.

కాంగోలోని మొరాకో పటాలాలు

లియోపాల్డ్‌విల్లే, జన 20

పాట్రిస్ లుముంబాను విడుదల చేయుచడంలో సమితి అసమర్థంగా ఉన్నందుకు ఆక్షేపణగా మొరాకో ప్రభుత్వం సమితి దళాలనుండి తన పటాలాలను మూడింట రెండు వంతులను ఉపసంహరించుటకు నిర్ణయించింది

ఇండియాకు ఎలిజబత్ రాణి ప్రయాణం

లండన్, జనవరి 20

ఎలిజబత్ రాణి ఆమెపతి ఫిలిప్ నేడు భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6-18 నిముషాలకు ఇండియా పాకిస్థాన్ నేపాల్ ఇరాన్ దేశాలలో ఆరువారాలపాటు పర్యటించడానికి బయలుదేరారు.

ఎలిజబత్ రాణి భారతదేశంలో 24 రోజులు, పాకిస్థాన్‌లో 15రోజులు, నేపాల్‌లో 4 రోజులు, ఇరాన్‌లో నాలుగురోజులు ఉంటుంది మార్చి

నెహూర్రీకు నేపాల్ పరిస్థితుల వివరణ

ఇటీవలి పరిణామాలు తెలుపబడినటుల నేపాల్ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జన 21

నేపాలు విదేశాంగ మంత్రి డాక్టర్ తులసిగిరి నేడు ప్రధాని నెహూర్రీను కలిసి రెండుగంటల సేపు సంప్రదించారు.

ఈ సంప్రదింపుల్లో నేపాల్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని రద్దు చేసుడం నేపాల్ ఆర్థికాభివృద్ధి పథకాలు ఇండియా-నేపాల్ సంబంధాలు చర్చకు వచ్చాయని తెలుస్తున్నది. సమావేశానంతరం పత్రికా ప్రతినిధులు కలుసుకోగా తాము ఈ సంప్రదింపుల వల్ల సంతృప్తి చెందామని డాక్టరు గిరి తెలిపారు. ప్రధాని నెహూర్రీకు గూడా సంతృప్తి కల్గినదని తలుస్తాను అని అన్నారు. భారత విదేశాంగ మంత్రాంగంలోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. నేపాల్ రాజకీయపరిస్థితిపై రాజా మహేంద్ర అభిప్రాయాలను ప్రధాని నెహూర్రీను ఎరిగించామని శ్రీ గిరి అన్నారు. ఈ చర్చలలో నేపాల్ రక్షణ విషయం ప్రస్తావనకు రాలేదని సూచించారు.

కొయిరాలా మంత్రివర్గం రద్దును ప్రస్తావిస్తూ రాజామహేంద్ర చర్యను ప్రజలు ఆహ్వానించారని ఇప్పుడుమంచి ప్రభుత్వం ఏర్పడి ఆర్థిక అభివృద్ధి సాధింప బడగలదని భాస్తున్నానని అన్నారు.

లుముంబాపై చిత్రహింస

కటాంగా సైనికుల దుశ్చర్య

కాంగో, జన 21

గత మంగళవారం ఎలిజబత్‌విల్లెకు కాంగో మాజీ ప్రధాని లుముంబా తీసుకొనిపోబడినప్పుడు చిత్రహింస చేశారని సమితి ప్రతినిధి ఒకరు ధృవపరచారు.

ఈతను తేబడిన విమానం విమానాశ్రయంలో ఆగగానే కటాంగా సైనికులు చుట్టుముట్టారట లుముంబా ఆతని సహచరులు కండ్లకు గంతలు కట్టబడి చేతులు వెనక్కు విరిచి కట్టబడి ఉండగా సైనికులు కాళ్ళతోతన్ని తుపాకి మడమలతో కొట్టారట.

స్టాండర్డ్ వాక్యూమ్ ఫెర్‌స్టోస్ కంపెనీలు

కార్మికులకు ఐదునెలల బోనసు ఇవ్వాలని తీర్పు

న్యూఢిల్లీ, జన 20

స్టాండర్డు వాక్యూమ్ రిఫైనింగ్ కంపెనీ 1960 సంవత్సరానికై ఐదు నెలల ప్రాతిపదిక వేతనాన్ని బోనస్‌గా ఇవ్వాలన్న పారిశ్రామిక న్యాయస్థానం తీర్పును సుప్రీం కోర్టు బలపరచినది. 1957 సంవత్సరానికి స్టాండర్డ్ కంపెనీ తన పనివారలకు ఐదు నెలల ప్రాతిపదిక వేతనం బోనసుగా ఇవ్వాలన్న పారిశ్రామిక న్యాయస్థానం తీర్పును గూడా సుప్రీం కోర్టు బలపరచినది.

మద్రాస్ రాష్ట్రంలోని గ్రామాధికార్లు

మద్రాస్, జనవరి 20

1961 జనవరి మొదటి తేదీనుండి గ్రామాధికారులకు ఇచ్చే కృతిని పెంచినట్లు మద్రాస్ ఆర్థికమంత్రి సి సుబ్రహ్మణ్యం నేడు శాసనసభలో తెలిపారు, గ్రామాధికారుల వేతనం పెంచినందువల్ల సంవత్సరానికి రు 93 లక్షలు ఖర్చుకాగలదు

నెహూర్రీకు నేపాల్ మంత్రి ప్రకటన

ఇటీవలి పరిణామాలు తెలుపబడినటుల

దర్శించండి:

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1961 ఫిబ్రవరి 10 వరకు

అద్భుతమైన గొప్ప నృత్య ప్రదర్శనలు

(క్రీడాకారుల సంక్షేమ ఫెడరేషన్ సహాయార్థం)

పద్మిని & రాగిణి

సినిమా రంగంలో ప్రఖ్యాతి గాంచిన తిరువాన్కూర్ సిస్టర్‌లు

తంగం, సరోజ, జయమాల, ఇందుబాల, లీల, రంగనాయకి, బేబి లక్ష్మిలతో సహా.

ఎగ్జిబిషన్ థియేటర్‌లో

21 మరియు 22 జనవరి 1961 సాయంత్రం 7 గంటలకు

నృత్య ప్రదర్శనలు ఇస్తారు.

ఈ అవకాశాన్ని జారవిడువక భరత నాట్యాన్ని తిలక నృత్యాలను దర్శించండి.

ప్రవేశ రుసుము: రూ. 25/- 15/- 10/- 5/- 3/-

అడ్వాన్సు బుకింగ్:- ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని అజంతా గేటువద్ద మరియు నిజామ్ సినిమా సోప్ స్టేషన్ రోడ్ హైదరాబాద్ కాజీ హాల్ వోటల్ ఖలీద్ రోడ్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఫతేమైదాన్ హైదరాబాద్, సైంటిఫిక్ ఇంజనీరింగ్ హౌస్, బషీర్ బాగ్.

'త్యాగరాజస్వామి' వారి ఆరాధనోత్సవములు

అవనిగడ్డ, జనవరి 20

అవనిగడ్డ గ్రామములో భీమాశేరి ధర్మదాత శ్రీ తంగిరాల వీర రాఘవయ్య జమీందారుగారి సంస్థానమున శ్రీ వెంకటేశ్వర భవనములో పంచాహ్నిక దీక్షతో జమీందారుగారు అధ్యక్షులుగాను, గానార్జున శ్రీ క్రోవి సత్యనారాయణ శాస్త్రిగారు ఉపాధ్యక్షులుగాను, ఉండి మహాభక్త బృంద దోహదముతో కార్యక్రమము సంతను జయప్రదము గావించిరి. భక్త బృందమునకు తదితరులకు కూడా ఐదురోజులు భోజన సదుపాయములు కలిగించి, ప్రోగ్రాములో పాల్గొనిన విద్వాంసులను, పండితులను, హరిదాసులను ఉచితరీతిని అధ్యక్షులవారి జ్యేష్ఠ సోదరులైన బ్రహ్మశ్రీ తంగిరాల సుబ్రహ్మణ్యఅవధానిగారు సత్కరించిరి.

ఉపాధ్యక్షులైన శ్రీ క్రోవి సత్యనారాయణశాస్త్రిగారు ఆంధ్ర దేశములో సంగీత విద్వాంసులన్న పేరుగాంచి మహా సభలలో అనేక సత్కారములందిన మహనీయులు. ప్రస్తుతము గుంటూరులో నివసించుచు. ఎట్లయిన తన జన్మస్థానమునకు దావు నగల అవనిగడ్డలో తన నివాసమేర్పరుచుకొనవలెననెడి కోరిక మిక్కుటమగుటచేత రాఘవయ్యగారు చాల సంతసించి సీతారామాంజనేయ అగ్రహారంలో వారికి గృహనిర్మాణము కొరకు ఒక ప్లాటును రు. 250/- రొక్కమును వారు ఇల్లుకట్టుకొనే ఎడల వాగ్దానము చేసియున్నారు. కనుక పుర ప్రముఖులు తదితరులు తగిన దోహదమొసగి గృహనిర్మాణము పూర్తి చేయవలసినదిగా అభిప్రాయము వెలిబుచ్చిరి.

యీ ఉత్సవ సందర్భములో "శ్రీ పరమహంస" పరివ్రాజకాచార్య కృష్ణా నందభారతీ స్వాములవారు విచ్చేసియుండిరి. గుంటూరు నుంచి బ్రహ్మశ్రీ పన్నాల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు బెజవాడ, బందరులనుండి కూడా పలువురు పండితులు ఉపన్యాసకులు విచ్చేసి యీ ఉత్సవమును. వర్ధిల్లి తిలకించి, చాలా ఆనందము పొందియుండిరి. ఉత్సవ సందర్భమున ఛాయాచ్రితము కూడా తీయబడినది.

వియంటేన్ సమీపాన విమానం కూల్చివేత

వియన్‌టేన్, జన 20

వియన్‌టేన్ ప్రభుత్వ సేనలకు చెందిన శిక్షణ విమానమును ఈ నగరమునకు ఉత్తరాన పాఖాన్ సమీపములో అంటి ఏర్‌క్రాఫ్టు సైనిక తిరుగుబాటుదార్లు కూల్చారని నిన్నటికి తెలియవచ్చింది.

అమెరికా యీ మధ్యనే (టి-6) విమానాలను వాగ్దానిని ఇచటికి చేర్చియుండెను. కూల్చబడిన విమానం శాక మిగతా మూడుకూడ ఆకాశములోకి ఎగిరివెళ్ళితిరిగిరాలేదు. లావోస్ అంతర్యుద్ధం నూతన పంథా నను సరించనున్నట్లు ఇచటి పరిశీలకులు భావిస్తున్నారు.

వథెట్ లావోలో సంబంధము కలిగియున్న కాప్టెన్ ఖాంగ్‌లీ నాయకత్వములో నున్న సైనికులవద్ద విమానములను కూల్చు ఆయుధాలు ఉన్నవని, రష్యా వాటిని సరఫరా చేసిందని తెలియుచున్నది.

అంతర్జాతీయ సమాజాభివృద్ధి పరిశీలక సంఘం

అధ్యక్షులుగ శ్రీ మాన్కోడి ఎన్నిక

రాజ్‌కోట్, జన 21

జనవరి 6 నుండి 14 వరకు రోమ్‌లో జరిగిన 10వ అంతర్జాతీయ సాంఘిక కృషి పదస్సులో రాజ్‌కోట డివిజనల్ కమిషనర్ శ్రీ జి. ఎఫ్. మాన్కోడి భారత ప్రతినిధివర్గ సభ్యులుగా పాల్గొన్నారు. వీరిని సమాజాభివృద్ధి పరిశీలక సంఘాధ్యక్షులుగా ఈ సదస్సు ఎన్నుకుంది.

డ్యూరాండ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు

క్రొత్తఢిల్లీ, జనవరి 20

తిరిగి ఆడబడిన డ్యూరాండ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు ఫైనల్‌లో మోహన్ బాగన్; తూర్పు బెంగాల్ జట్లు ఏరీగోలుచేయగలుగలేదు. ఆటడ్రాగా సమాప్తమైనది.

Dr. S. M. Luqman
డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్
శాస్త్ర సమ్మతమైన, కచ్చితమైన కంటి చికిత్సకు, ఇతర కంటి అవసరాలకు ఆంధ్ర ప్రదేశ్‌లో సుప్రసిద్ధులు.
జనతా ఆప్టీషియన్స్
పాత్రయిటర్: ఎస్. ఎం. లుఖ్మాన్
నిజాంషాహీరోడ్, ఫోన్ 6141
వారితో సంప్రదించండి.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 35280
1961 జనవరి 21
శనివారము

"మా విబుధుల కెయ్యది హితమ, మా విధమున నడచువాడ వగునది ద్రోహి భావంబు ప్రతిజ్ఞాతం, బై వెలయంగ వలయు నీకు నా జాతి యెడన్."

— భారతము (శాంతి)

ఎలిజబెత్ రాణి ఆగమనము

భారత దేశములో కొన్ని వారాలు పర్యటన గావించుట కొరకు భారత ప్రభుత్వము ఆహ్వానమును అంగీకరించి, ఎలిజబెత్ రాణి పతి సమేతముగాను, సపరివారముగాను విచ్చేయుచున్నది. భారత రాజధానీ నగరములో ఆమెకు బ్రహ్మాండమైన స్వాగతము యిచ్చు యేర్పాటులు జరిగినవి. విదేశాల అధినేతలకు స్వాగతమిచ్చుట భారత ప్రజలకు, ఢిల్లీప్రజలకు కొత్త యేమియును కాదు. గడచిన కొన్ని సంవత్సరాలలో ప్రపంచములోని అనేక రాజ్యాల అధినేతలు, అగ్రరాజ్యాల అధినేతలు భారత దేశానికి వచ్చి వెళ్ళినారు. వారందరికిని సముచితమైన గౌరవాదరాలు జరిగినవి. అదే విధముగా ఎలిజబెత్ రాణికి గూడ భారత ప్రజలు హృదయపూర్వకమైన స్వాగతము నీయగలరని నిస్సందేహముగా చెప్పవచ్చును.

కొంతకాలము నుండి ఎలిజబెత్ రాణి పర్యటన సంబంధమైన యేర్పాటులు జరుగుచున్నవి. ఈ యేర్పాటుల వివరాలు పత్రికల్లో ప్రకటితమైనవి. ఇంగ్లండు రాణి భారతదేశానికి వచ్చుటలోగల ప్రత్యేకతలుకొన్ని గలవు. కొన్ని సంవత్సరాలక్రిందివరకు భారతదేశము ఇంగ్లండు పరిపాలనలో నుండెను. భారత దేశములో ఇంగ్లండు అధికార విరమణ మరియు నిష్క్రమణ ప్రపంచ చరిత్రలో అద్వితీయమైన ఘట్టము. ఇంగ్లండు అధికార విరమణ జరిగిన తరువాత ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు అత్యంతముగా అభివృద్ధి చెందినవి. ఈనాడు స్వాతంత్ర్య ప్రాప్తికి పూర్వము రన్న యెక్కువమంది ఇంగ్లీషువారు మనదేశములోని పసించుచు వివిధ వృత్తులను అవలంబించియున్నారు. భారతదేశము రిపబ్లిక్ కావలెనని నిర్ణయించుకొనిన తరువాత గూడ కామన్వెల్తు కూటములో సభ్యత్వము కలిగియుండవలెనని నిశ్చయించుకొనినది. ఈ కామన్వెల్తు కూటమికి ఇంగ్లండురాణి ఒక చిహ్నమై యున్నది. ఈ విధముగా ఎలిజబెత్ రాణి పర్యటన సర్వవిధాల శ్రేష్ఠమైనదని చెప్పవచ్చును.

ఇంగ్లండు దేశము యొక్క అధికార విరమణ జరిగిన తరువాత గూడ, ఇంగ్లండు స్థాపించిన ఉత్తమ వ్యవస్థలు కొన్ని యీనాడు మనదేశములో నిర్వహించబడుచున్నవి. ఇందులో పేర్కొనదగినది న్యాయ పరిపాలనా వ్యవస్థ. ఇంగ్లండు పరిపాలన ఫలితముగా భారత దేశము ఆర్థికముగా చితికిపోయి, అపారమైన నష్టాలు పొందినమాట వాస్తవమే. ఈ నష్టాలతోపాటు భారత దేశానికి కొన్ని లాభాలుకూడ కలిగినవని చెప్పక తప్పదు. రెండు భిన్నమైన నాగరకతల సంపర్క ఫలితమైన సాంస్కృతిక పునరుజ్జీవనము యీవిధమైన లాభాలలో ప్రత్యేకముగా పేర్కొనదగినది. ఈనాడు భారతదేశము అనుసరించుచున్న పార్లమెంటరీ పరిపాలనా విధానము ఇంగ్లండు దేశములోని పార్లమెంటరీ పరిపాలనా పద్ధతులవంటిదను సత్యము గమనించవలసి యుండును. ఇంగ్లండు ఇండియా దేశాల మధ్య అన్నిటికన్న బలీయమైన, శక్తిమంతమైన సంబంధముఆంగ్ల భాష. ఎవరు యేమి చెప్పినప్పటికిని మన పరిపాలనా వ్యవస్థలోను, విద్యా విధానములోను అనేక సంవత్సరాలవరకు ఆంగ్ల భాష నిలిచియుండక తప్పదు. ఆంగ్లభాషా పరిజ్ఞానము వలన మనకు కలిగిన లాభము అపారమైనదను సత్యము నిరాక్షేపణీయమైనది. ప్రపంచ విజ్ఞాన భాండాగారమునకు తాళము చెవియైన ఆంగ్లభాష వలన భారతీయులు భవిష్యత్తులో చాలకాలము లాభము పొందవలసి యుండునను సత్యము విద్యావేత్తలందరును అంగీకరించి, మన విద్యా విధానములో ఇంగ్లీషుకు ప్రత్యేక స్థానమును కల్పించియున్నారు ఈ విధముగా ఇంగ్లండు-ఇండియాల సంబంధాలు మక్కిలి సన్నిహితమైనవి.

ఎలిజబెత్ రాణి ఉత్తమ సంస్కృతిపరుగా లైన విదుషీమణి. ఆమె యిప్పటివరకు ప్రపంచములోని అనేక రాజ్యాలను సందర్శించి, అంతర్జాతీయ వ్యవహారాలను చక్కగా ఆకళించుకొని యున్నది. భారతదేశ సమాచారములు ఆమెకు సుపరిచితమైనవి. ఇంగ్లండు సింహాసనము నధిష్ఠించినవారు భారతదేశానికి వచ్చుట యిది రెండవ పర్యాయము. కలకత్తా నుండి ఢిల్లీ నగరానికి రాజధానిని మార్చిన సందర్భమున ఎలిజబెత్ రాణి పితామహుడైన ఐదవ జార్జి భారత దేశానికి వచ్చియుండిరి. ఎలిజబెత్ రాణి పర్యటన వలన ఉభయదేశాల స్నేహ సంబంధాలు మరింత దృఢతరము కాగలవని నిస్సందేహముగా విశ్వసించవచ్చును.

అమెరికా కొత్త అధ్యక్షుడు

రాష్ట్రపతి అభినందన సందేశం

న్యూఢిల్లీ, జన 20

అమెరికా అధ్యక్షుడుగా శ్రీ జాన్ కెన్నెడి పదవీ స్వీకారోత్సవ సందర్భాన రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ క్రింది అభినందన సందేశం పంపారు.

"మహోన్నతమైన అమెరికా అధ్యక్ష పదవిని మీరు అలంకరిస్తున్న ఈ శుభసందర్భాన, భారత ప్రభుత్వం తరపున, ప్రజల తరపున, నా తరపున మీకు హృదయపూర్వకమైన అభినందనలు అందజేయ గోరుచున్నారు. అమెరికా ప్రజలు విజయ పరంపరలను సాధించాలనీ, నిరంతరాయంగా ఐశ్వర్య సౌభాగ్యాలను అనుభవించాలనీ ఆకాంక్షిస్తున్నాము ప్రపంచ శాంతి అభివృద్ధియాలకోసం సుమనస్కులైన ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయవలసి ఉన్న ఈ తరుణంలో మీరు అమెరికా అధ్యక్ష పదవిని అధిష్ఠించనున్నారు. ఇండియా అమెరికా ప్రజల మధ్య ఇదివరకే దృఢంగా పాదుకొన్న స్నేహసౌహార్దాలూ, మానవ శ్రేయస్సుని మిత్రత్వం ప్రపంచశాంతి న్యాయతంత్రత్వ సహకారాభివృద్ధికై మనం చేస్తున్న ప్రయత్నాలూ మీ పదవీకాలంలో మరింత అభివృద్ధిచెంది బలపడగలవని నా విశ్వాసం."

నదీ జలాల వివాదంపై నెహ్రూ లేఖ

తమకు అందలేదని మైసూర్ ముఖ్య మంత్రి

బెంగ్లూర్, జన 20

కృష్ణా గోదావరి నదీ జలాల వివాదంపై తమకు ప్రధాని నెహ్రూ నుండి ఎట్టి లేఖరాలేదని మైసూర్ ముఖ్య మంత్రి బి. డి. జట్టి నిన్న తెలిపారు. కృష్ణాగోదావరి జలాల వివాదాన్ని ఉద్రేకాలకు లోనుకాకుండా ఈ మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు పరిష్కరించుకోవాలని ప్రధాని నెహ్రూ ముగ్గురు ముఖ్య మంత్రులకు లేఖల ద్వారా రాసారని ప్రకటించబడిన వార్తను పత్రికా ప్రతినిధులు వీరి దృష్టికి తీసుకొనిరాగా పై విధంగా తెలిపారు.

అమెరికాలో ప్రెసిడెంటు ఎన్నిక

వరంగల్‌లో జనవరి 22 నుండి 24 వరకు ప్రదర్శన యేర్పాటు

మద్రాసు, జన 20

వరంగల్ పాలీటెక్నిక్ హాలులో అమెరికా సమాచార కార్యాలయం వారు ఏర్పాటు చేస్తున్న "అమెరికాలో ప్రెసిడెంటు ఎన్నిక" ప్రదర్శనానికి వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వెంకట్రామనర్సయ్యగారు జనవరి 21 సాయంత్రం 5 30 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు. హైద్రాబాదులోని అమెరికా సమాచార గ్రంథాలయాధికారి రాబర్టు బి. జాఫీ ఈ సందర్భంలో ఉపన్యసిస్తారు.

30 పెద్ద సైజు ఫొటోగ్రాఫులతో కూర్చిన ఈ ప్రదర్శనం అమెరికన్ ప్రెసిడెంటుగిరి చరిత్రను, "ప్రజల కోసం, ప్రజలనుండి ప్రజలు" తమ జాతీయ ప్రభుత్వాన్ని ఎన్నుకోవటంలో అమెరికన్ పౌరులు చూపే ప్రబల ఆసక్తిని తెలుపుతుంది. అమెరికాలో ఎన్నికల కార్యక్రమాలు ఎట్లా జరిగేదీ, అభ్యర్థులు ఎంత తీవ్రంగా ప్రచారం చేసుకొనేదీ వగైరా విషయాలు ఈ ప్రదర్శన చూస్తే తెలుస్తాయి. డెమోక్రాటిక్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పిన కొన్ని ముఖ్యాంశాలు కూడా ఈ ప్రదర్శనం తెలుపుతుంది. జనవరి 21 నుంచి అమెరికా కొత్త ప్రెసిడెంటు జాన్ కెనెడి జీవితానికి ఆయన కుటుంబానికి సంబంధించిన చిత్రాలు కూడా ఇందులో ఉన్నాయి.

అమెరికన్ సమాజం, జీవితం, పారిశ్రామిక, విజ్ఞాన శాస్త్ర, ఆర్థిక రంగాలలో అది సాధించిన అభివృద్ధి నిదర్శనాలు కూడా ఇందులో చూడవచ్చును. వైట్‌హౌస్, అమెరికన్ కాంగ్రెస్ (పార్లమెంటు) భవనం, లింకన్ స్మారక విగ్రహం ఫొటోలు కూడా ఇందులో ఉన్నాయి. ప్రదర్శనం జరిగినన్నాళ్లూ ప్రతి రోజు సాయంత్రం ఒక సినిమా చూపబడుతుంది ఒక చిన్న పుస్తక ప్రదర్శనం కూడా ఉంటుంది.

ఈ ప్రదర్శనాన్ని జనవరి 22 నుండి 24 వరకు ప్రజలు ఉచితంగా వెళ్ళి చూడవచ్చు.

అస్సాం కాంగ్రెసు విభజన

శ్రీ సంజీవరెడ్డి సుముఖత

అగర్తాలా, జన 20

అస్సాం కాంగ్రెస్ నుండి త్రిపుర, మణిపూర్, కచార్ కాంగ్రెస్‌ను విభజించు విషయం పరిశీలనలోనున్నదని, తానా విషయమునకు వ్యతిరేకినికానని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్నచట తెలిపారు.

ప్రస్తుతం అస్సాం, మణిపూర్, త్రిపుర పర్యటనార్థం ఇచటికి విచ్చేసిన శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతో ముచ్చటిస్తూ గత అస్సాం భాషా అల్లరుల వల్ల నిరాధారులైన వారి పునరావాస విషయమై పరిశీలించుటకు తానిచటికి వచ్చినట్లు తెలిపారు

అల్లరులందు పాల్గొనిన వారిని కఠినముగా శిక్షించాలని కూడ శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

భారత-పాకిస్తాన్ వ్యాపార ఒడంబడిక

న్యూఢిల్లీ, జన 20

భారత-పాకిస్తాన్ వ్యాపార ఒడంబడిక ప్రగతి పథకాన్ని పరిశీలించబడుతుంది. ఇందుకయి శ్రీ ఐ. ఏ. ఖాన్ నాయకత్వాన ఒక పాకిస్తాన్ అధికార ప్రతినిధి వర్గం ఇచటికి రాగలదు.

గత మార్చినెలలో చేసుకొన్న ఈ ఒడంబడిక రెండు సంవత్సరాల వ్యవధి కలిగియుంది. దీనికిందట ప్రతి సంవత్సరం రు. 4.10 కోట్ల విలువగలవరుగల ఎగుమతి దిగుమతులు సాగించవచ్చు.

వచ్చేమాసం జరుగనున్న సమావేశంలో వ్యాపార విస్తృతి విషయం చర్చించి నిర్ణయాలు తీసుకోబడగలవని తెలియుచున్నది.

విద్యాస్థాయి పతనానికి స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెరుగుదలే కారణం

విద్యా సంస్థలలో విద్యార్థులు ఎక్కువగా ప్రవేశించటం స్థాయి పడిపోడానికి హేతువని శ్రీమతి మాసూమా వివరణ

హైద్రాబాద్, జనవరి 21

సాధారణముగా విద్యాస్థాయి పడిపోతున్నది. ముఖ్యంగా ప్రభుత్వ విద్యా సంస్థలలోచదివే విద్యార్థుల స్థాయి మరీ అధ్వాన్నంగా ఉన్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి నిన్న యిక్కడ పేర్కొన్నారు.

సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం సెయింట్ పెట్రు హైస్కూలు అవరణలో జరిగిన వార్షిక క్రీడా కార్యక్రమాలకు అధ్యక్షత వహించారు. ఆమె యింకా మాట్లాడుతూ పిల్లల విద్యా విషయములో శ్రద్ధ తీసుకొని కృషిచేస్తున్న ఉపాధ్యాయులలో పిల్లల తలిదండ్రులు పూర్తిగా సహకరించాలన్నారు. విద్యా సంస్థలలో విద్యార్థులు యెక్కువగా చేరటంవల్ల యేర్పడిన కాకిడి విద్యా స్థాయి పడిపోవడానికి ఒకకారణం అని మాసూమా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల మనస్సులు విద్యా సమపార్జనపై కేంద్రీకరింపచేయటం క్రమశిక్షణను వారు పాటించేటట్లు అందరూ శ్రద్ధ తీసుకోవాలని ఆమె కోరారు.

ప్రైవేటు విద్యాసంస్థలలో జరిగే కృషి తృప్తికరంగా ఉంటున్నదని సంక్షేమశాఖా మంత్రిణి సంతృప్తిని ప్రకటించారు.

స్కూలు రెక్టర్ ఫాదర్ జాన్ అందచేసిన వార్షిక నివేదికలో 6 వందల మంది విద్యా సంస్థలో చదువుతున్నారని హైస్. ఎస్. సి. పరీక్షలో గత సంవత్సరం యిక్కడ కృతార్థులైన వారిసంఖ్య 66 శాతమని తెలిపారు. అనంతరం సంక్షేమ శాఖా మంత్రిణి క్రీడలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేశారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల సదస్సు

ప్రణాళిక అంశాలపై చర్చలు

హైద్రాబాద్, జనవరి 20

ప్రణాళిక ఉద్దేశ్యాలను పరిశీలిస్తే వాని గమ్యస్థానాలు లక్ష్యాలు అసమానమైనవని సాటిలేనివని తెలుస్తుందని మొన్నసాంకేతిక విద్యా కళాశాలలోఆచార్యశ్రీ వి. వి. రామనాథం చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు.

ప్రణాళిక సప్తాహ సందర్భంలో కళాశాల విద్యార్థులసంఘ విశ్వవిద్యాలయ ప్రణాళిక సమితి ఆధ్వర్యాన యీసభజరిగింది.

సాంకేతిక కళాశాల అధ్యాపకులు శ్రీ శేషగిరిరావు కార్యక్రమానికి అధ్యక్షతవహించారు.

ఆర్ట్సుకళాశాలలో జరిగిన పరిశోధకశాఖకు చెందిన పట్టభద్రుల సదస్సులో శ్రీ తేజ్‌బహదూర్ "తృతీయ ప్రణాళికలో భారీ పరిశ్రమలు" అనే వ్యాసాన్ని అందచేశారు. ఆధ్యాపకులు, విద్యార్థులు జరిగిన చర్చలలో పాల్గొన్నారు. మితిమీరిన పెరుగుదల కు పరిమితులలో సాగుతున్న అభ్యుదయ కార్యక్రమానికి వైరుధ్యమేర్పడిందని దీనిని పరిశీలించాలని శ్రీ తేజ్‌బహదూర్ తన ప్రసంగంలో కోరారు. అక్తార్ హుస్సేన్, ఫక్రుల్ హుస్సేన్, డా. రామకృష్ణ, గిలానీ, ఎ. నాగరాజు ప్రభృతులు ఉపాధ్యాయ ప్రతినిధులుగా చర్చలలో పాల్గొన్నారు. సింగ్, పాండయ్య, తదితరు విద్యార్థులు వీటిలో మాట్లాడారు.

పాకిస్తాను సుహృద్భావ సంఘం

అమృత్‌సర్, జన 20

పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ మలిక్ అమీర్ మహమ్మద్ ఖాన్ నాయకత్వాన 16 గురు సభ్యుల సుహృద్భావ సంఘం నిన్న ఉదయం పాకిస్తాన్ నుండి వాఘా సరిహద్దు ప్రాంతమున పంజాబులోకి ప్రవేశించారు. పంజాబు గవర్నరు తదితర అధికారులు, అనధికారులు వారికి స్వాగతం చెప్పారు. ఆ తర్వాత భారత సరిహద్దు పోలీస్ దళం సమర్పించిన వందనమును పాకిస్తాన్ గవర్నర్ స్వీకరించారు. పంజాబ్ గవర్నర్ అంతకు క్రితము దివసమే సుహృద్భావ సంఘముతో పాకిస్తాన్ వెళ్ళి వచ్చారు. భారత, పాకిస్తాన్ సరిహద్దు వివాదము పరిష్కరింపబడి ప్రాంతములను మార్చుకొను సందర్భమున యీ యేర్పాటు చేయబడియుండెను.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష ఫలితాలు

సివిల్ జుడిషియల్ ప్రత్యేక పరీక్షల ఫలితాలు

ఈదిగువ పేర్కొనబడిన నంబర్లుగల అభ్యర్థులు గతడిసెంబర్ 7,8 తేదీలందు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్ జుడిషియల్ ఒకటవభాగం పరీక్షలో ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణి: 2721 2728 2739 4852 4855 6115.

ద్వితీయశ్రేణి: 137 472 608 10 54 1458 99 1500 1969 70 71 2013 2720 25 35 38 46 77 3893 4408 9 4851 5230 31 6169 70ఎ 70బి. 6539.

ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

136 4889 5667ఎ 6167 70

డిపార్టుమెంటల్ పరీక్షలు

భీమా ఉద్యోగుల అకౌంట్ పరీక్షా ఫలితాలు క్రింద నీయబడినవి.

7973 76 77 81 85.

7971 ఇన్సూరెన్స్ రెండవ పత్రములోను.

7986 బుక్ కీపింగు మొదటి పత్రంలోను ఎగ్జెంప్ట్ చేయబడినారు.

అడ్వాన్స్‌డ్ భాషా పరీక్షలు

(సబార్డినేట్ సర్వీస్)

తెలుగు: 7307 8245 83 84 8727.

ఉరుదు: 8450 8466.

8284-ఎ. మరియు 8452-ఎ. నంబర్లుగల అభ్యర్థుల ఫలితం తర్వాత ప్రకటింపబడును

విద్యాశాఖ హైయ్యర్ స్టాండర్డు భాషా పరీక్షలందు క్రిందివారు ఉత్తీర్ణులైనారు.

హిందీ: 8265 66 67 8429 8718 8978.

8452 ఎ. నంబర్ అభ్యర్థి ఫలితం తర్వాత ప్రకటించబడును.

తెలుగు 8453 మాత్రమే.

7 గురి హత్య: 45 గురిపై అభియోగం

రాయ్‌పూర్, జన 20

గత నవంబర్ మాసంలో జరిగిన మెండాపూర్ హత్యకేసు విషయమై బిలాస్‌పూర్ పోలీస్ 45 గురిపై అభియోగ పత్రం సమర్పించింది.

గ్రామ మండలి రెండు కక్షుల మధ్య జరిగిన గలాటాలో 7 గురు వ్యక్తులు మరణించినారు. పోలీస్ పరిశోధనా సంతరం 45 గురిపై పైఅభియోగ పత్రం సమర్పించగా ప్రభుత్వం యీ కేసును విచారించుటకై ప్రత్యేక న్యాయమూర్తిని నియమించింది.

క్యూబా కార్మిక నాయకులు

మొన్న ఉదయమే తుపాకులకు బలి చేయబడినట్లు వార్త

హానావా, జన 20

క్యూబా విద్యుత్ కార్మికుల సంఘ మాజీ నాయకులు ముగ్గురు మొన్న ఉదయం లాకెబనాపూర్టెస్‌లో కాల్చి చంపబడ్డారు. వీరు గతనవంబర్ 30న హానావా విద్యుత్ సౌకర్యాలను భంగం చేయుటలో పాల్గొన్నందున రెవల్యూషనరీ ట్రిబ్యునల్ మరణ శిక్ష విధించింది. ఈముగ్గురు క్యూబానుండి రహస్యంగా పారిపోవుచుండగా పట్టుకోబడినారట.

ఫార్మోసాకు అమెరికా అండ

ఛెస్టర్ బౌల్సు ప్రకటన

వాషింగ్టన్, జన 20

అమెరికా ఏ పరిస్థితిలోనా ఫార్మోసాను రక్షించగలదని కెన్నెడి పరిపాలనలో స్టేట్ అండర్ సెక్రటరీగా పనిచేయనున్న ఛెస్టర్ బౌల్స్ నిన్న సెనేటర్లకు చెప్పారు.

బౌల్స్ సెనేట్ విదేశీ సంబంధ సంఘము ముందు సభ్యులడిగిన ప్రశ్నలకు పై విధంగా సమాధానము యిచ్చారు.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి కమ్యూనిస్టు చైనాను గుర్తించుటకూడ సంభవించదని ఆయన తెలిపారు.

అమెరికా కొత్త ప్రెసిడెంటు

జాన్ కెన్నెడి జీవిత విశేషాలు

అమెరికా పౌరులు 1960 నవంబరు 8వ తేదీని జాన్ ఫిట్జరాల్డు కెనెడీని 35వ ప్రెసిడెంటుగా ఎన్నుకొన్నారు. జార్జి వాషింగ్‌టన్ తొలి ప్రెసిడెంటుగా ఎన్నికయినదాది ఈ 175 సంవత్సరాలుగా అవిచ్ఛిన్నంగా సాగుతున్న సంప్రదాయమిది.

అమెరికా 1788 నుంచి ప్రతి నాలుగు సంవత్సరాల కొకసారి ప్రెసిడెంటు ఎన్నిక జరుగుతున్నది. ఈ ఎన్నికలు అమెరికన్ ప్రజాస్వామ్యంలో మైలురాళ్ళ వంటివి. అమెరికా చరిత్రలో ఒక్కొక్కసారి జరిగే ఈ ఎన్నిక ఒక్కొక్క అధ్యాయానికి శీర్షిక వంటిది. ఈ ఎన్నికలు అమెరికన్ ప్రజలలో ప్రజాస్వామ్యంపట్ల నిరంతరోత్సాహాన్ని రేకెత్తిస్తుంటవి. అమెరికా చరిత్రలో ప్రజలలో ఇంతటి సంరంభం మరే సందర్భంలోనూ కనపడదు.

ఇట్లా ప్రతి నాలుగేళ్ళ కొకసారి తమ జాతీయ నాయకత్వాన్ని నిర్ణయించుకొనే ఈ హక్కును అమెరికా ప్రజలు ప్రజాస్వామ్యంలో అమూల్యమయినదిగా ఎంచుకొంటారు. దేశాధిపతిని ఎన్నుకునే ఈ హక్కువల్ల తాను ఎన్నుకొనని వ్యక్తిచేత పరిపాలించబడే పరిస్థితి ఏర్పడదన్న హామీ అమెరికన్ పౌరునికి ఉంటున్నది.

అమెరికన్ పౌరునికిగల ఈ రాజకీయ స్వేచ్ఛవల్ల జార్జి వాషింగ్టన్, థామస్ జెఫర్సన్ అబ్రహాం లింకన్, తియొడోర్ రూజ్వెల్టు, వుడ్రోవిల్సన్ ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్టువంటి మహా వ్యక్తులను దేశాధినాయకులుగా అతడు ఎన్నుకోగలిగాడు.

గత 172 సంవత్సరాలలో వలెనే 1960లో జరిగిన ప్రెసిడెంట్ ఎన్నికలో అమెరికాలో ప్రతిరంగంలో, ప్రతి ప్రాంతంలోనూ గల లక్షలాది స్త్రీ, పురుషులు- విభిన్న మతాలవారు. అనేకదేశాలనుండి వచ్చి అమెరికన్ పౌరులయినవారు పాల్గొన్నారు.

శ్రీ కెనెడిని ప్రెసిడెంటుగా ఎన్నుకొన్నారంటే అమెరికన్ ఓటర్లు తమ జాతీయ వ్యవహారాలు ఎవరు ఎట్లా నడపాలో తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారన్న మాట. అంతేకాదు శ్రీ కెనెడి నాయకత్వానికి, ఆయన శక్తిసామర్థ్యాలకు ఇది ప్రజలిచ్చిన బహుమానం.

శ్రీ కెనెడి నాయకత్వానికి ఆయన బాల్యజీవితంలోనే పునాదులు పడినవి. ఆయన మేసచుసెట్సు రాష్ట్రంలో బ్రూక్లిన్‌లో 1917 మే 29న జన్మించారు. తండ్రి జోసెఫ్ కెనెడీ వ్యాపారంలో బాగా రాణించినవ్యక్తి. ఆయనకు తొమ్మిదిమంది సంతానం. అందులో జాన్ కెనెడి పెరిగిన కుటుంబ వాతావరణం ఆయన పైకి రావటానికి తోడ్పడింది.

తండ్రి కెనెడి 1937లో గ్రేట్ బ్రిటన్‌కు అమెరికా రాయబారిగా నియుక్తులయినారు. ఆ రోజులలో తమఇంట జరుగుతుండే అంతర్జాతీయ రాజకీయ సమస్యల చర్చలు యువకుడయిన జాన్ కెనెడి ఉత్సాహం రేకెత్తించినవి.

కాళ్యంలో శ్రీ కెనెడి వ్రాయి చేటు పాఠశాలల్లో చదువుకొన్నారు. 18వపట లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ప్రఖ్యాత ఆర్థిక శాస్త్ర పండితుడు హెచ్. లాస్కీవద్ద చదివారు. తర్వాత స్వదేశానికి తిరిగివచ్చి 23వ ఏట హార్వర్డులో పట్టభద్రుడయినారు.

అతర్వాత సంవత్సరానికి 1941 లో సాలమన్ దీవులలో అమెరికన్ పెట్రోల్-టార్పెడో నాయకుడుగా పనిచేస్తున్నప్పుడు ఆ నౌకను ఒక జపాన్ డిస్ట్రాయర్ నౌక దెబ్బతీసి ముక్కలుముక్కలుగా చేసింది. జాన్ కెనెడీ గాయపడ్డారు. అయినా అతి సాహసంతో తనతోపాటు గాయపడిన వారిలో మరి పదిమందిని ఒడ్డుచేర్చి ప్రాణాలు కాపాడగలిగారు. గాయాలవల్ల అశక్తుడయినందున నౌకాదళంనుంచి ఆయనను విడుదల చేస్తూ ఆయన సాహస కృత్యానికి నేవీ క్రాస్, పర్పుల్ హార్టుబహూకరించారు.

అనంతరం జాన్ కెనెడి పౌర జీవితం ప్రారంభించి జర్నలిజంలో ప్రవేశించారు. ఇంటర్నేషనల్ న్యూస్ సర్వీస్ సంస్థ విలేఖరిగా కుదిరారు. ప్రధాని చర్చిల్ ఓడిపోయిన ప్రసిద్ధ బ్రిటిషు ఎన్నికలసమయంలో అక్కడ నుంచి వార్తలు పంపేవారు. ప్రెసిడెంటు ట్రూమన్, ప్రధాని అట్లీ స్టాలిన్‌ల మధ్య జరిగిన పోట్సుడమ్ సమావేశానికి కూడా విలేఖరిగా హాజరయినారు. ఐక్యరాజ్య సమితి జన్మస్థలమైన శాన్ ఫ్రాన్సిస్కో సమావేశ వార్తలు కూడ పంపారు.

1946లో కెనెడి రాజకీయాలలో ప్రవేశించాడు. ఆ ఏడు తన 29వ ఏట ప్రతినిధులసభకి పోటీచేశారు. ఆయేడే అమెరికన్ జూనియర్ వాడిజ్య మండలి ఎన్నికచేసిన "దేశములో ఈ ఏట పదిమంది ఉత్తములు"లో ఒకరుగా శ్రీ కెనెడి గౌరవింపబడ్డారు.

శ్రీ జాన్ కెనెడి తన 35వ ఏట- 1952లో సెనేట్‌కి హెన్రీ కాబట్ లాడ్జితో పోటీచేసి అంతవరకు అక్కడ గెలుపొందుతున్న ఆయన్ను ఓడించారు.

సెన

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి మన జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధ గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన హార్మోన్ హౌస్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశముపల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు.

నేడే తనిఖీ

మదీనాబిల్డింగ్ లో వలగల మదీనాఆక్షన్ హాలులో రేపు వేలం జరుగును. మంచి ఫర్నిచర్, సోఫాసెట్లు, అలమారాలు, క్రాకరీ, కట్లరీ, క్యూరియాసిటీ, జింక్ షీట్లు, తివాచీలు. రంగూన్ టేక్ వుడ్ దూలములు, తలుపులు, కిటికీలు, వాసములు మరియుగృహాలంకరణ వస్తువులు గలవు.

మహమ్మద్ మహబూబ్, గవర్నమెంట్ లీ పబ్లిక్ ఆక్షనీర్స్ ప్రొప్రైటర్: మదీనాఆక్షన్ హాల్

ఆకాశవాణి

హైద్రాబాదు- ఎ

ఆదివారం జనవరి 22

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6.40 భక్తి రంజని: 7-00 తె-వా, 7-15 అమరవాణి, 7-30 ఎ కర్ణాట్: సంగీత లైరవి, 7.45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్చ్ టూన్స్, 8-35 సుబద్ధ సంగీత: 8-45 పిల్లలకు పాటలు 9-00 "బచ్చోంకేలియే" 9.30 ప్రసార సమాప్తి.

మ॥ 10-45 క్రికెట్ కామెంటరి, 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె.వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ 2-10 ఉ-వా, 2.20 భజన్ విహోదము, 3-00 క్రికెట్ కామెంటరి, 5-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగర వాణి" 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు 7-30 హరియానా, 8 00 చిత్రసీమ, 8-30 ప్రభుదేవ్ సర్దార్: 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీనుండి రిలే), 8-45 ప్రణాళికా సమస్యలు, 10-00 ఎ. కర్ణ: ఖయాల్ చంద్రశేఖర్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిద్రాబాదు -బి

49 02 మీ (6120 కిలోసై)

నారాయణపేట పూర్వ హైద్రాబాదు బోర్డు విభాగం

హైద్రాబాద్, జనవరి 20

నార పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెగూడా చాపల నేతగాండ్ల పారిశ్రామిక సహకార సంస్థకు పూర్వ హైద్రాబాదు బోర్డు 1.610 రూపాయలు గ్రాంటుగా గత సంవత్సరము జనవరి 27 న యిచ్చింది.

ఈ సహకార సంస్థ రూ. 3,591 61 న. పై. లు విలువ కలిగిన నారను ఉత్పత్తి చేసింది. ఇదిచాపలు తయారు చేయడానికి ఉపయోగపడటమే కాక సంవత్సరం పొడుగునా 119 మందికి ఉపాధి కల్పించడానికి వీలుకల్గుతోంది.

నార సంచులు అవసరముఎక్కువైనందున నారసంచుల తయారీకి కావలసిన శిక్షణ నివ్వడానికి ఆదోనిలో ఒక కేంద్రాన్ని నెలకొల్పబడుచున్నది

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా

బొంబాయి, జనవరి 20

1960 సంవత్సరానికి రు. [illegible].75 డివిడెండును షేరు ఒక్కంటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ డివిడెండ్‌లో పన్ను మినహాయించబడుతుంది.

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8.45 మాలతీ పద్మనాభరావు, 9-30 ప్రసార సమాప్తి.

80.86మీ(9720 కిలోసై)

మ॥ 10-45 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2.20 హైదరాబాద్ ఎ వలె, 5-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మాలతీ పద్మనాభరావు, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 వీణ: నిలయ విద్వాంసుడు, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని, 7-00 తె.వా, 7-15 "అమరవాణి" 7-30 త్యాగరాజ కృతి సమాన్యాయం: 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం.వా 8-30 పాల వెల్లి, 9.00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 జెహాంగీరాజారావు: వీణ, 1.00 లలిత సంగీత్, 1-50 తె.వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఉభయ భుళళోపరి, 7-45 లలిత సంగీతం: 8-00 కోకా సత్యవతి, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, 8-30 ప్రస్తుత విషయాలు, (ఢిల్లీ నుండి రిలే), 9-45 జెహాంగీరాజారావు: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మహారాణి ఎలిజబెత్ - డ్యూక్ ఆఫ్ ఎడింబరో

నేడే భారతదేశ పర్యటన ప్రారంభం

(మా ప్రత్యేక విలేఖరి)

బ్రిటిష్ మహారాణి, కామన్ వెల్తు రాజ్యాధినేత రెండవ ఎలిజబెత్, ఆమె భర్త డ్యూక్ ఆఫ్ ఎడింబరో (ఫిలిప్) నేడే భారతదేశ పర్యటనకు రానున్నారు.

భారతదేశమును ఇంతవరకు విదేశీ అధినేతలెందరో దర్శించారు. ఇచట ఘనమైన స్వాగతమువారికివ్వబడింది. అయినా ఎలిజబెత్ మహారాణి కివ్వబడు ప్రత్యేకమైన స్వాగతం వాటన్నిటిని మరపించునేమో అను సందేహము కలుగుచున్నది. రాణి రాకకు పూర్వము కొన్ని మాసముల నుండి ఇచట చేయబడుచున్న ఏర్పాట్లవలన పైసందేహమునకు ఎంతైనా అవకాశముంది. ఈ రాజదంపతులు మిక్కిలి నిరాడంబరులు కనుకనే మన దేశ ప్రజలు వారికి అమోఘ స్వాగత మిచ్చుటకు ఆతురత కనబడుస్తున్నారు.

ఎలిజబెత్ అలెగ్జాండ్రా 1926 వ సంవత్సరమున జన్మించింది. ఎలిజబెత్, ఆమె సోదరి మార్‌గెరెట్ రోజ్ కుమారి మేరియన్ క్రాఫోర్డు పర్యవేక్షణలో విద్యనభ్యసించారు. ఆరవ జార్జి మహారాజునకు పుత్ర సంతతి లేనందున జ్యేష్ఠ పుత్రికయగు ఎలిజబెత్ యే తండ్రి మరణానంతరం 1952 లో ఆంగ్లదేశ సింహాసనము నధిష్ఠించింది. అప్పటికి ఆమె వయస్సు 25 సంవత్సరాలు మాత్రమే.

రాచరిక సంప్రదాయ ప్రకారం ఎలిజబెత్‌లో పౌరుంధాతనం, సహజత్వము మేళవించినవని చెప్పవచ్చు. సౌందర్యమున కూడ ఆమె ఇతరులకు తీసిపోదు. ఎదుటి వారిని సులభంగా వశపరచుకొను స్వభావంకలది. రాచరిక విషయాలు చూచుకొన్న తరువాత మిగతా సమయాన్ని కుటుంబ విషయాలలో వెచ్చిస్తూ నిరాడంబర జీవితం గడుపుతుంది. ఇట్టి సద్గుణ సంపన్న కనుకనే సింహాసనము నధిష్ఠించిన కొలది కాలమునకే పలువురి ప్రశంసలకు పాత్రురాలైంది. మహారాణిగా ఎలిజబెత్ అమెరికా తదితర స్నేహ దేశాలను, కొన్ని కామన్వెల్తు దేశాలను దర్శించింది. భారత దేశమును దర్శించుట ఇదే మొదటి పర్యాయం.

ఎలిజబెత్ 1947 లో యువరాజు ఫిలిప్‌ను వివాహమాడింది. ఈ రాజదంపతులకు ముగ్గురు పిల్లలున్నారు. అందరికన్న పెద్దవాడు ఛార్లెస్, 12 సంవత్సరాల వయస్సుంటుంది. రాకుమారి అనీ (10) రెండవ సంతతి. వీరిద్దరి తర్వాత 8 సంవత్సరాలకు యీ మధ్యనే ఆండ్రూ రాకుమారుడుదయించాడు.

ఎలిజబెత్ మహారాణి భర్త ఎడింబరో గ్రీక్ కాన్స్టాంటైన్ రాజ సోదరుడగు ఆండ్రిస్, విక్టోరియా మునిమనుమరాలైన ఆలిస్ పుత్రికపుత్రుడు. ఆయన జనవరి 10, 1921లో కార్ఫూ ద్వీపమున జన్మించాడు. జన్మతః గ్రీకువాడైనా ఫిలిప్ ఆ భాషను మాట్లాడేర్పు అవకాశమే లేకపోయింది. ఆండ్రిస్ లెఫ్టినెంట్ జనరల్ పదవిని నిర్వహిస్తూ 1921 - 22 లో గ్రీక్, తుర్కీల మధ్య జరిగిన యుద్ధములో అపనిందపాలై 18 మాసముల పుత్రునితో గ్రీకు విడచి ప్యారిస్ వెళ్ళాడు. ఫిలిప్ బాల్య విద్య ప్యారిస్ నందే అమెరికా కిండర్ గార్టన్ ప్రాథమిక పాఠశాలలో సాగినది. ఫిలిప్ 9 సంవత్సరముల ప్రాయమునున్నప్పుడు అతనిని ఒక ఆంగ్లేయునిగా రూపొందింప సమకట్టిన ఆండ్రిస్ బ్రిటన్ నందలి ఒక పాఠశాల కంపాడు. కొంతకాలం బ్రిటన్‌లో విద్యనభ్యసించి ఫిలిప్ జర్మనీకి వెళ్ళాడు. అవి హిట్లర్ ఉచ్ఛస్థితినందుకున్న రోజులు. ఫిలిప్ జర్మనీ నుండి తిరిగి బ్రిటన్‌కు వెళ్ళి 1939 లో డార్ట్‌మత్‌లోని నావికా కళాశాలలో ఒక కాడెట్‌గా చేరాడు. ఎలిజబెత్‌తో 1947 లో వివాహమగువరకు ఆయన నావికా కళాశాలలోనే జీవితం గడిపాడు. ఫిలిప్ ఎలిజబెత్‌ను వివాహమాడినా నిరాడంబరుడే. ఆటలంటే అమితప్రీతి. టోకియో నగరమున జరిగిన ఒలింపిక్ పోటీలలో అతడు అమితోత్సాహంతో పాల్గొన్నాడు. ఫిలిప్ (ఎడింబరో)కు ఎన్నో గౌరవ పట్టాలు కూడ ఉన్నాయి. రెండు విశ్వవిద్యాలయాలకు అధ్యక్షుడు కూడ. ఎడింబరో ఇంతకు పూర్వము జనవరి 1959 లో భారతదేశమును ఒక పర్యాయం దర్శించారు. ప్రస్తుతం వారిరాక రెండవ పర్యాయ మనవచ్చు.

ఎలిజబెత్ మహారాణి, డ్యూక్ ఆఫ్ ఎడింబరో ఇద్దరూ తమ పిల్లలకు మిక్కిలి స్వేచ్ఛ నిచ్చుటేగాక వీలు చిక్కినప్పుడంతా వారితో కాలక్షేపం చేస్తారు. ఎలిజబెత్ రాణి భర్త, పిల్లలతోగూడి షికారుకు ప్రతిరోజు వెళ్ళుతుంది. మహారాణి అయినంత మాత్రమున ఆమె హాయిగా ఉంటుందని అనుకొనుట పొరపాటు. ఆమె జీవితము గడియారమువలె విసుగు, విరామము లేనిది. రాచకార్యములేకాక గృహ విషయాలను కూడ తరుచు విచారిస్తూ ఉండుట ఎలిజబెత్ మహారాణి ప్రత్యేకత.

నేడే మన దేశమున అడుగిడనున్న వీరిద్దరు రాజదంపతులు చరిత్ర ప్రసిద్ధమైన మన దేశమునందలి విశేషాలను చూచి, ప్రజల ఆదరాభిమానములను చూరగొని తమ పర్యటనను సార్థకం చేసుకుంటారని ఆశిద్దాం.

ఆయుర్వేద ఆరోగ్య కేంద్రము

తాడికొండలో ప్రారంభం

తాడికొండ, జన 20

గుంటూరు జిల్లా తాడికొండ గ్రామములో ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి కృషిఫలితముగా ఆయుర్వేద ఆరోగ్యకేంద్రము ప్రారంభం చేయబడింది. సభకు శ్రీమల్లెల శోభనాచల చక్రవర్తి అధ్యక్షతవహించారు. జ్ఞాకు సమితి అధ్యక్షులు శ్రీ గోగినేని కనకయ్యగారు ప్రారంభోత్సవము జరిపారు. కేంద్ర స్థాపనకు పూనికి వహించిన శ్రీమతి వి. రాధాబాయి స్వాగత వచనములతో సభా పరిచయము, ప్రాంతీయ ప్రజారోగ్యమును వివరించారు. సభా ప్రారంభమున ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ ఆయుర్వేద ఆరోగ్య కేంద్రములు స్థాపించుటకు గల కారణములు, ప్రభుత్వ డి. ఓ. మొదలయిన విషయములు వివరించి, రోగనివారణ కంటె రోగ నిరోధక విషయములనే ప్రాధాన్యమిచ్చు కార్యక్రమము కలిగియున్నామని, రోగులనూ పరిశీలించి సలహాల నిచ్చుటయే గాక సులభ చికిత్సలకు ఔషధములను ఆయుర్వేద ఆరోగ్య కేంద్రములలో యివ్వబడుచున్నవని చెప్పారు.

ప్రభుత్వ సహాయము లేకుండా, ప్రజా సహాయముతో ఆదర్శమయిన ప్రజారోగ్య రక్షణ కార్యక్రమమును స్పష్టీకరించి ప్రజలచేతనే ప్రభుత్వ సహాయము కోరునట్లు ప్రయత్నించుట మా ప్రధాన కార్యక్రమమని, సామాన్యప్రజలు నిరంతర అనారోగ్యముతో క్రుంగిపోతున్న ప్రాంతములో ఇట్టి కేంద్రములు నిర్వహించుచున్నవని, ఇందుకు ప్రజాసహాయము పరిశీలనాభావంతో అందచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

సభాప్రారంభకులు శ్రీ గోగినేని కనకయ్య మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్యము మన జాతీయ వైద్యమని, ప్రజా సామాన్యానికి అందుబాటులో నుండదగినదని. కేంద్ర నిర్వాహకులు చికిత్సలలో శ్రద్ధవహించి ప్రజారంజకముగా పనిచేయ గలిగినపుడు పంచాయతీలలో గొప్ప ప్రోత్సాహము లభ్యము కాగలదని ప్రజారోగ్య రక్షణకై పూనిక వహించిన ఆయుర్వేద మహామండలి కృషిని అభినందించారు.

తరువాత శ్రీ సుబ్బారెడ్డి, శ్రీనివాస అయ్యంగార్, శిరిపురపు సేతుమాధవరావు, యస్. వి. సుఖాన్, ఇనగంటి నరసింహారావుమాట్లాడారు. శ్రీ అంకాలు గాంధీ దళముచేఆరోగ్య విధులు బుర్రకథ రూపములో చెప్పబడినది.

శ్రీమతి రాధాబాయి వందన సమర్పణతో సభ ముగిసింది.

38 గురు కొండజాతి నాయకులు

రిపబ్లిక్ ఉత్సవాలను తిలకించుటకు జనవరి 22 న రాజధానికి రాక

న్యూఢిల్లీ, జన 20

గణతంత్ర దినస వివిధ ఉత్సవాలను తిలకించుటకు జనవరి 22 న 38 గురు కొండజాతి నాయకులు రాజధానికి రాగలరు.

భారత ప్రభుత్వ ఆహ్వానం పై రాజధానికి రానున్న వీరిలో అండమాన్, నికోబార్ దీవులకు; కారిల్, లేహ్ ప్రాంతములకు; ఈశాన్య సరిహద్దు ఏజెన్సీకి; నాగ పర్వతాలకు; అస్సాం, మణిపూర్, త్రిపురా ప్రాంతాలకు చెందిన పర్వత నాయకులు చేరియుంటారట. వీరింతవరకు తమ గృహాలను విడిచి ఎచటికీ వెళ్లలేదని కూడ తెలియుచున్నది.

రాజధానిలో ఉన్నపుడు ప్రసిద్ధ స్థలాలను, ప్రముఖవ్యక్తులను వీరు దర్శిస్తారు. ఖాక్రాడాంను, తాజ్ మహల్ ను కూడ తిలకించు భాగ్యంవారికి కలుగజేయబడగలదు.

ఉయ్యూరుపాలిటెక్నిక్ తరలింపు సమస్య

సంస్థ యథా తథంగా ఉంచాలని సంస్థ కమిటీ తీర్మానం

విజయవాడ, జనవరి 20

ఉయ్యూరులో నెలకొల్పబడ్డ పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రాన్ని మరోప్రాంతానికి తరలించ వద్దని దానిని అక్కడనే ఉంచవలసిందని ఉయ్యూరుపాలిటెక్నిక్ సంస్థ సభ్యులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ఉయ్యూరు పాలిటెక్నిక్ కమిటీ సభ్యులు యీనెల 15నవిజయవాడలో సమావేశమై పైతీర్మానం చేశారు. సమావేశానికి శ్రీ కె. కృష్ణదత్తు అధ్యక్షత వహించారు.

ఈ కేంద్రాన్ని మరోచోటికి తరలించవద్దని చెప్పడానికి గతములో స్థానిక ప్రజానీకం రాష్ట్రవిద్యామంత్రి వద్దకు రాయబారం వెళ్ళి సంస్థకు సంబంధించిన విషయాలను ఆయనకు వివరించిసహకరించవలసిందనికోరినప్పటికి దాని తరలింపు ప్రయత్నాలు కొనసాగుతునే ఉన్నాయని సభ్యులు చేసిన తీర్మానంతో పేర్కొనబడినది.

జేబుదొంగచేతులో పోలీస్ కానిస్టేబుల్ మృతి

బొంబాయి, జన 20

గులాబ్ బయాజి అను పోలీస్ కానిస్టేబుల్ ఒక జేబుదొంగను పట్టుకో ప్రయత్నించగా మలాడ్ రైల్వేస్టేషన్ వద్ద ఆదొంగచే కాల్చి చంపబడినాడని తెలుస్తున్నది.

కార్మిక సంఘాల నమోదు

హైద్రాబాదు, జనవరి 20

నిజామాబాదు జిల్లా మోటారు పనివారల సంఘం, 1926వ సంవత్సరపు భారత కార్మిక సంఘాలచట్టం క్రింద నమోదు చేయబడింది. ఈ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు జి రామలింగం, మొహమ్మద్ అబ్బాస్ గారలు వ్యవహరిస్తున్నారు.

హైద్రాబాదు సినిమా పనివారల, సంఘం పై చట్టంక్రింద నమోదు చేయబడింది. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజయ్య, కార్యదర్శి శ్రీ పి. మాధవరావు.

మెదక్ జిల్లా సదాశివపేట గుమాస్తాసంఘం ఇదే చట్టంక్రింద నమోదు చేయబడింది. దీనికి శ్రీ ఎన్. గుండప్ప అధ్యక్షుడు, శ్రీ బి. చనబసప్ప కార్యదర్శి.

జహీరాబాద్‌లో పాఠశాల భవనాల కొరత

జహీరాబాద్, జన 20

జహీరాబాద్‌లో పాఠశాల భవనాల కొరత పిల్లల తలిదండ్రులనుఅధికారులను ఆందోళన పరుస్తున్నది.

పాఠశాలలో తరగతి గదులు కొరతగా ఉన్నందువల్ల చెట్లనీడలలో తరగతుల నడుపాల్సివస్తున్నది. పాఠశాలల్లో తగినంతగా ఫర్నిచర్ గూడా లేదు.

పప్పుల మిల్లు వర్తకుల సంఘ కొత్త కార్యవర్గం

హైద్రాబాదు, జనవరి 20

స్థానిక పప్పుల మిల్లువర్తకుల సంఘ సభ్యులు యీనెల 17 న సమావేశమై శ్రీ పోతర్ మల్ గుప్తాను సంస్థకు కొత్త అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. మిగిలిన కార్యవర్గానికి యీక్రిందివారు ఎన్నికయినారు: ఉపాధ్యక్షుడు కార్యదర్శి సహాయకార్యదర్శికోశాధికారి పదవులకు శ్రీ నరహరిరావు శ్రీ అండవర్ నాడార్, శ్రీ వినోదిలాల్ రాధాకృష్ణన్‌జీ ప్రభృతులు, శ్రీదుర్గాప్రసాద్, బన్వారీలాల్, సత్యనారాయణ్, గిల్టా నాగప్ప, సాగర్ మల్, కె. ముసాదీలాల్, సురాజ్ మల్ ద్వారకప్రసాద్ బదరీప్రసాద్, రామ్ నారాయణ్, దామోదరలాల్ పెడా కాలూరాం బాదులాల్, మామ్‌రాజ్ గారలు సభ్యులుగా నియమితులయ్యారు.

శ్రీ రామస్వామి అయ్యర్‌కు విజయవాడలో సన్మానం

విజయవాడ, జన 20

"మహాత్మా" వారపత్రిక సంపాదకులు శ్రీ క్రోవ్విడి సూర్యప్రకాశరావు, "మహాత్మా" వారపత్రిక తరఫున డా॥ సర్ సి. పి రామస్వామి అయ్యర్ గారికి సన్మాన పత్రం విజయవాడలో జనవరి 16 న సాయంత్రం 4-30 గంటలకు సమర్పించారు.

ప్రముఖ న్యాయవాదిగానూ, పరిపాలనాదక్షుడుగానూ, విద్యావేత్తగానూ, దూరదృష్టిగల మహాత్మునిగానూ, భారతీయ విజ్ఞానాన్ని స్వామి వివేకానంద తరువాత విదేశాలకు గొంపోయిన మహనీయునిగానూ, శ్రీ రామస్వామి చూపిన ప్రజ్ఞలను శ్రీ సూర్యప్రకాశరావు ప్రశంసించారు.

శ్రీ పురాణపండ కామేశ్వరరావుగారు, శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు, శ్రీస్వామిహరినారాయణ గురూజీ, శ్రీశంకరశాస్త్రి, శ్రీ మహబీర్ ప్రసాద్, శ్రీపైడిలక్ష్మయ్య గార్ల సమక్షంలో శ్రీ డా॥ సి. పి. నిపుష్పమాలాలంకృతులను చేసి సన్మాన పత్రం చదివి సమర్పించారు.

పోలీసు వాసవారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జనవరి 20

(క్వింటల్ ధరలు)

నానకరాంలు	51-00 54-00
గర్కలు	45-00 48-00
పాలకుర్కులు	52-00 54-50
24 సంబర్లు	63-00 65-50
బంగారుతీగెలు	62-50 66-50
గుజ్జులు	58.00 54-00
గొట్టెబియ్యం	45-00 47-00
కుసుమబియ్యం	57-20 58-10
దొడ్డుబియ్యం	50-00 52-00
వెంబర్లు కొ॥	58-00 55-00
సాంబర్లు	63-50 65-50
కొత్త సాంబర్లు	56-00 59-50
నూకలు	29-00 35-00
వరంగల్ సాం. పా॥	72-00 72-50
బన్సి గోధుమలు	48.00 55-00
కుస్మలు	60-00 61-00
కందులు పెద్దవి	30-00 40-50
కందులు చిన్నవి	34 50 36-50
మినుములు	48 00 51-50
సెనగలు	48.00 51.50
బెల్లం కొ॥	31-00 39.00
పెసళ్ళు కొ॥	48-00 53-00
తెల్లజొన్నలు	44.00 46-50
పచ్చ జొన్నలు	30-00 32-50
మిరపకాయలు	80-00 123-00
పసుపు	95-00 105-00
ఉల్లిగడ్డ కొ॥	18-00 26.25
చింతపండు కొ॥	68.00 86-00
నల్ల వులువలు	30-50 31-25
తెల్లనువ్వులు	125-00 138-00
సద్దలు	38.00 42-00
పెద్ద కందిపప్పు	58-00 60-00
చిన్న కందిపప్పు	48-00 50-00
సెనగపప్పు	61-00 62-00
పెసరపప్పు	63-00 64-00
మినుపపప్పు	63-50 65-00
ఆముదాలు	65-00 66-00
లంకపిండి	41-00 42-00
ఇలాతిదాన చి॥ కి॥	78-00 81-00
యెర్రనువ్వులు	123-00 127-00
యెర్ర జొన్నలు	48-75 51-00
అల్లం	50-00 55-00
యెల్లిగడ్డ	30-00 55-00
పల్లుమూనె	198-75
ధనియాలు	70 00 90-00
పల్లికాయలు	64-00 67-00
శర్కరతిగోదుమలు	
లంకపప్పులు	39-00
యెర్ర గోధుమలు	42-00 46-00
ఆలుగడ్డ	
పత్తిగింజలు	

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినసరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముచార్లి రాఘవులు గారి-చందర్లి య్య సిద్ధంబర్ బజారు, ఫోన్ నెం. 4890.

హైద్రాబాద్, జనవరి 20

బంగారం	187.25
అశోక్ చిపులు	137-50
సవరన్	90-00
వెండి 100తు.	234-0
చిల్లర	2--37

ఫిబ్రవరి నెలలో మహిళాసమాజీవనమండలి రజతోత్సవాన్ని జరుపుకుంటుంది. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి ఈ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేయవలసిందిగా కోరబడినారు.

8 వ సంయుక్త వారము!

సంగీతా వారి

మామకు తగ్గ అల్లుడు

సాగర్ మనోహర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-0, 6-15 9-30 గం.

పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్ సిటీ - రాయ్‌చూర్

భారత్ - మహబూబ్‌నగర్

(Trupix) —విజయ విడుదల

6 వ సంయుక్త వారము

రూప్‌కళా పిక్చర్స్:

శ్రీమాన్ సత్యవాది

తా: రాజ్‌కపూర్, షకీల్,

సంగీతం: దత్తారామ్

జమ్‌ఖుద్ హైద్రాబాద్.

జియా- మల్లేపల్లి.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

Trupix)

11 వ సంయుక్త వారము

ఎస్. పి. పిక్చర్స్:

జాలీనోట్

తా: దేవానంద్, మధుబాల, హెలెన్

దిల్‌షాద్- హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

నేటి నుండి:

కాయ్ టాకీస్- బొరమ్

—రూపం పిక్చర్స్ విడుదల.

(Trupix)

12 వ మహత్తర వారము

ఈగల్ ఫిల్మ్స్

సింగపూర్

తా: షమ్మికపూర్, పద్మిని, మెరియామన్న డె, కె. ఎన్. సింగ్.

సంగీతం:

శంకర్ జైకిషన్.

రాయల్ హైద్రాబాదు.

ఆటలు: 3 30, 6-30, 9-30

—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

9 వ సంయుక్త వారము!

ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్: మాబాబు తెలుగు

తా॥ నాగేశ్వరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి.

రీగల్- ఖైరతాబాద్. రామా- వరంగల్.

ఆటలు: 2-45, 6-00 మరియు 9-30 గం॥

(Nima) —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

విజయవంతమైన 4 వ సంయుక్త వారము

కుటుంబములకు ఉత్తేజపూరితమైన సాంఘిక చిత్రము.

ఎ. వి. ఎమ్స్. సాంఘికచిత్రము.

బిందా

(హిందీ)

తా॥ బాలరాజ్ సహాని, పద్మిని, జగ్‌దీప్, డేవిడ్, ఓంప్రకాష్, మినోముంతాజ్.

ప్రభాత్ హైద్రాబాద్.

అలంకార్ సికింద్రాబాద్.

ఆటలు: 2-45, 6-15, 9-30

(Bahar) —కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.

గొప్ప పనితనము... సరిక్రొత్త స్టైలు... నేషనల్ ఎక్కో మోడలు ఎ-744



నేషనల్-ఎక్కోవారి పనమైన మోడలు ఎ-744 రేడియోను మీరు మెచ్చుకొంటారు. దాని మేటిమైన డిజైను, పనితనము మరియు ఫినిష్ వలన అది చూడ సొంపుగా ఉంటుంది మరియు వినుటకు యింపుగా ఉంటుంది. దాని మీద ప్రోగ్రాములు ఎంతో స్పష్టముగా కూడా ఉంటాయి.

మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో వ్యాపారైనా దానిని ఉచితముగా పెట్టమని వినండి.

అధికారము పొందిన నేషనల్-ఎక్కో డీలరుల వద్దనే కొనండి.

మోడలు ఎ-744: సొగసైన క్యాబినెట్‌గల ఎసి రేడియో, 4 బ్యాండులు. 9 విరామలుగా పనిచేసే 6 'వాల్వ్'లు. పియానో-కీ బ్యాండ్ సెలెక్షన్; డీప్ బాస్ కొరకు ప్రత్యేకమైన ఏర్పాటు. ఒక సంవత్సరము గ్యారంటీ.

రు 415/-/- నెట్ స్థానిక పన్నులు అదనము

నేషనల్ ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి

—అని 'మాన్‌సూనైట్' చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి - కలకత్తా - పూనా - మద్రాసు - బెంగుళూరు ఢిల్లీ - సికింద్రాబాదు

JWT-GRA. 23

11 వ వారము

అంజలి పిక్చర్స్

ఋణానుబంధం తెలుగు

రహత్ మహల్

ముషీరాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30.

—ఈస్టుఇండియా విడుదల

Trupix

14 వ సంయుక్త వారము

విశల్ ప్రొడక్షన్సువారి:

కనకదుర్గ పూజా మహిమ

అమర్ సెలెక్టు

సికింద్రాబాద్ హైదరాబాద్.

2 వ వారము!

ప్రభాత్ నిజామాబాద్. కృష్ణాటాకీస్ మార్కాపుర్.

పూర్ణా టాకీస్.

(Nima)

17 వ సంయుక్త వారము

రిపబ్లిక్ ఫిల్మ్స్ కార్పొరేషన్స్

కోహినూర్

తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి,

సంగీతం: నౌషాద్.

అశోక్ హైద్రాబాద్

అజంతా సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-45 గం॥

భగవాన్‌దాస్ లక్ష్మీచంద్, సికింద్రాబాద్ వారి ద్వారా విడుదల.

(Trupix)

తెండర్ల ప్రకటన

(మేజ్ ఖానా కింగ్ కోఠీ ముబారక్‌కు కావలసిన వస్తువుల సర్ఫరాహీ)

మేజ్‌ఖానా నజరీబాగ్‌కొరకు ఆహార వస్తువుల సరఫరా 1 వ ఏప్రిల్ 1961 నుండి తుది మార్చి 1961 వరకు తెండర్లు కోరబడుచున్నవి. అవసర వస్తువుల పట్టికలు మరియు నిబంధనలు సరఫరాని అచ్చుఫారములు, ఎక్రారునామాలు ఒక రూపాయి ఇచ్చి మేజ్‌ఖానా కార్యాలయమునుండి పొందవచ్చును. అవసరము గలవారు ధర్వత్ రకం సర్ఫరాయి నియమావళి ఫి (1) లో చేయబడిన ప్రకారం మోతెబరీ సదాఖత్ మేజ్‌ఖానా అవసర న్యాయశాఖ కార్యాలయములో దాఖలుచేసి రసీదుపొంది యీ రసీదు మీ సరఫరాహీ తెండర్లతో జతపరచి రెండు నమూనాల యుక్తం సదర్ మహాసిబ్ ఇజ్లాస్, సదర్ మహాసిబ్ ప్రైవేట్ స్టేట్ లో త

నేడే మూడు రోజులు
పెద్ద. ఎత్తు పబ్లిక్స్
లాల్ ఖిలా

తా: పైరాజ్, నరూపరాయ్, పాలెన్, తివారి, బి. ఎం. వ్యాస్, సుందర్.

లిబర్టీ ప్రకాష్
బషీర్‌బాగ్ మంగళ్ హాట్

మినర్వా- సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
రిల్ పిక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

పరిత్యాయాలా హరిజన గిరిజన సభ

సమస్యల్ముదాబాదులో ప్రముఖుల ప్రసంగాలు

హైదరాబాదు, జన 20

పర్గి తాలూకా హరిజన గిరిజన వెనుకబడ్డ తరగతులకు చెందినవారి మహాసభ హైదరాబాదు జిల్లా మహాసభ హైదరాబాదులో తాలూకా సంస్థ అధ్యక్షులు శ్రీ వి. బుచ్చయ్య అధ్యక్షతన జరిగింది.

శాసన సభ్యులు శ్రీ అరిగె రామస్వామి సభను ప్రారంభిస్తూ అభివృద్ధి చెందిన అగ్రకులాలవారు వెనుకబడ్డ తరగతులవారు వృద్ధిలోకి రావడానికి చేయుతయివ్వాలని అన్నారు.

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘ కార్యదర్శి శ్రీ కె. ఎన్. రావు చేసిన ప్రసంగంలో బహు కాలముగా ఉపేక్షించబడుచున్న యీ వర్గం అభివృద్ధి రెండాంశాలే సిద్ధాంతాత్మకముగా ఆర్థికముగా అభివృద్ధి అయ్యేందుకు కృషి జరగాలన్నారు. వెనుకబడ్డవారి అభ్యుదయాన్ని కాంక్షించే జాతీయ వాదులు విధిగా వారు సంబంధించిన సమస్యలు, వారి అవసరాలు యోగ్యంగా వుండేటట్లు రూపొందించి తీసే యీవర్గం అన్ని విధాల ప్రగతి పథాన పురోగమింప వీలేర్పడుతుందని ఆయన చెప్పారు.



కమల్ రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు ఆటలు: 2-0; 5-45; 9-30 గం॥
(ఈ వారము కమల్ టాకీస్ లో ప్రతి రోజు మ్యాటిని 2-00 గం॥ కలదు)
మరియు రాజరాజేశ్వరి సుందర్ హనుమాన్
వరంగల్. ఖమ్మం. రాయచూర్.
(TRUPIX) —ఈస్ట్ ఇండియా పిక్చర్స్.

కృష్ణా జిల్లా కలెక్టరుకు వీడ్కోలు

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ శివరామప్రసాద్ ప్రశంస

మచిలీపట్టణం, జనవరి 20

"పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తులను పర్వరచే సందర్భములో కలెక్టర్లు మూడవ పరిపాలనా వ్యవస్థకు అనుగుణముగా వ్యవహరించగలరా, అన్న సంకోచముండేది. కాని శ్రీ వి. సి. గంగోపాధ్యాయ కృష్ణాజిల్లాకలెక్టరుగా, జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగా పరిషత్తు సభ్యునిగా స్థాయీ సంఘాల అధ్యక్షునిగా ఇంకా అనేక యితర హోదాలలో స్థానిక పరిపాలనా వ్యవస్థను ఎంతో సామరస్యముగా నడపడమేగాక జీవితములో ఏ హోదాలో వున్నప్పటికీ భారతదేశ పౌరునిగా తన విధులను సగర్వంగాను సంపూర్ణంగాను నిర్వహించాలని నిరూపించారు" అని కృష్ణా జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ యస్. ఆర్. వై. శివరామప్రసాద్ జనవరి 17 న వీడ్కోలు సందర్భములో పేర్కొన్నారు.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ వి. సి. గంగోపాధ్యాయ కేంద్రప్రభుత్వ నీటి పారుదల - విద్యుచ్ఛక్తి శాఖలో డిప్యూటీ సెక్రటరీగా బదిలీ అయిన సందర్భములో శ్రీ గంగోపాధ్యాయ ఆయన సతీమణి గౌరవార్థం పరిషత్తు అధ్యక్షులు శ్రీ శివరామప్రసాద్ బహద్దూర్ నిన్న జిల్లాపరిషత్తు కార్యాలయ ఆవరణలో గొప్పవిందు ఏర్పాటు చేశారు విందుకు కృష్ణా కలెక్టరు శ్రీ ఆర్. కె. వేపా, శ్రీమతి వేపా, పరిషత్తు సభ్యులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు జిల్లా అధికారులు, స్థానిక పురప్రముఖులు మున్నగువారు పాల్గొన్నారు. జిల్లాపరిషత్తు కార్యాలయము దోరణాలతోను, విద్యుద్దీపాలతోను శోభాయమానముగా అలంకరింపబడింది విందు అనంతరం పరిషత్తు అధ్యక్షులు మాట్లాడుతూ ఇలా అన్నారు. "మన జిల్లాలో కలెక్టరుగా పనిచేసి ప్రజామన్ననలందిన శ్రీ వి. సి. గంగోపాధ్యాయ గారికి వీడ్కోలు చెప్పడము కూడ బాధాకరముగా వుందన్నారు.

శ్రీ గంగోపాధ్యాయ సమాధానమిస్తూ ఉద్యోగరూపేణా సుమారు పదేండ్ల సంవత్సరాలు తాము కృష్ణాజిల్లాలో నుండి నిండుపూర్ణ సహకారము లభించడము తమ అదృష్టమన్నారు. జిల్లా కలెక్టరుకుగల బహుముఖ బాధ్యతల వల్ల తాను ఆశించినమేరకు అధికార వికేంద్రీకరణ కార్యక్రమములో పాల్గొనలేక పోయానని, అందుకు కలెక్టర్లకు మరికొంత అవకాశము కల్పించాలని ఆయన సూచించారు. పరిషత్ అధ్యక్షులకి సభ్యులకు జిల్లా ప్రజలకు ఆయన కృతజ్ఞత వెల్లడించారు.

శ్రీ ఆర్. కె. వేపాగారు తమ ప్రసంగములో ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారముతో జిల్లాపరిపాలనను సామరస్యముగా కొనసాగించగలమన్న ఆశాభావము వ్యక్తపరచారు

సభానంతరము కుమారి అద్దేపల్లి జయలక్ష్మిచే గానకచేరి, శారద సిస్టర్సుచే భరతనాట్య ప్రదర్శనము జరుపబడ్డాయి.

శ్రీ శామ్యుయెల్ కవి సప్తతి జయంతి

కాకినాడ కళా పరిషత్తుచే "కవితావిశారద" బిరుదు ప్రదానం

కాకినాడ, జన 20

ఆంధ్ర కళా పరిషత్తు ఆధ్వర్యాన జనవరి 16 న సాయంకాలం స్థానిక సూర్య కళా మందిరంలో "దీనబంధు" లలిత కవి తావిలాస శ్రీ జి. జె శామ్యుయల్ గారి డెబ్బదవ జన్మదినోత్సవ మహా సభ జరిగింది. కేంద్ర సహకార సంక్షేమ శాఖల ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తిగారు అధ్యక్షత వహించారు.

సభ, "గీతాకోకిల" కు మారి ఆదిత్య సౌభాగ్య లక్ష్మి భగవద్గీతాగాన సంతో ప్రారంభమైంది. సభాధ్యక్షులు శ్రీ బి. యస్. మూర్తిగారికి పరిషత్కార్యదర్శి "కళాదర్శన" రమణ శ్రీ స్వాగతవినతి పత్రములను సమర్పించిరి. సభా ప్రారంభకులైన డాక్టరు యు. వి. కృష్ణారావు (మద్రాసు ప్రభుత్వ మాజీ విద్యాశాఖా మంత్రి) గారిని సభాధ్యక్షులను సన్మానితులైన శ్రీ శామ్యుయెల్ గారిని, పరిషత్ పర్కింగ్ ప్రసిడెంటు శ్రీ రోళ్ల సీతారామయ్య నాయుడుగారు పుష్పమాలాలంకృతులను గావించారు. డాక్టర్ యం. వి. కృష్ణారావుగారు సభను ప్రారంభిస్తూ, శ్రీ బి. యస్ మూర్తిగారిని శ్రీ శామ్యుయెల్ గారిని సభికుల తరుకపరచి ఆంధ్ర కళా పరిషత్తు నిష్పాక్షికంగా సల్పుచున్న ఉదాత్త కార్యక్రమాన్ని కల్గిస్తున్న చైతన్యాన్ని ప్రశంసించారు.

శ్రీ బి. యస్. మూర్తిగారు ప్రసంగిస్తూ శ్రీ శామ్యుయల్ గారు తనకు కవితాగురువనియు శ్రీ యం. వి. కృష్ణారావుగారు తనకు రాజకీయములందు మార్గదర్శులనియు చెప్పారు. నిరాడంబర, నిస్స్వార్థ సేవాధురీణుడు శ్రీ శామ్యుయల్. కవితావిశారదమును సమాజోద్ధరణకై కృషి చేశారు. మధురమ, లలితము, పరిమితమూ అగువారి కవిత పతితులు దీనులను ప్రబుద్ధమొనర్చింది. వినయశీలి, ధార్మికుడు, సంయమి అయిన శ్రీ శామ్యుయల్ గారిని ఉద్దేశించిన సమ్మేళనం బ్రహ్మరథము పట్టవలసిన అవశ్యకమైనదికలదు; ఆంధ్ర కళా పరిషత్తులో మహాకార్యాన్ని నిర్వహించి చరితార్థమైంది, అని పరిషత్ పతమున సభాముఖముగ శ్రీ శామ్యుయెల్ గారికి "కవితావిశారద" బిరుదప్రదానం గావించి, కంఠహారాలంకరణతో సత్కరించారు.

సమితిలో బయటి వారి జోక్యాలు

అమెరికా ప్రతినిధి విమర్శ

బ్యూరాజ్య సమితి, జన 20

కాంగోలో ఇటీవల పరిస్థితులు మరింత అధ్వాన్నం కావటానికి సోవియట్ యూనియన్ ముఖ్యముగా బాధ్యత వహించవలసి ఉంటుంది అయితే దురదృష్టవంతులైన కాంగో ప్రజలను తమ స్వీయ ప్రయోజనాలకు వినియోగించుకొంటున్న దేశం అదొక్కటే కాదు. భద్రతా సంఘములో అమెరికా ప్రతినిధి ఈ విషయము చెప్పారు.

గత శుక్రవారంనాడు అమెరికా ఉప ప్రతినిధి జేమ్సు డబ్ల్యు. బార్కో భద్రతా సంఘంలో కాంగోపై జరిగిన చర్చలలో పాల్గొంటూ, ఈ సభలో కొన్ని ప్రభుత్వాల ప్రతినిధులు మాట్లాడుతూ కాంగోలో బయటి దేశాల జోక్యం కల్గించుకొంటున్నవి అన్నారు.

జనవరి ఒకటిన కొందరు కాంగో సైనికులు రువాండా ఉరుండీగుండా వెళ్ళినందువల్లకంటే కాంగోలో తిరుగుబాటు వర్గాల (డిటెంటు గ్రూపు)కు బయటి నుంచి సహాయం లభిస్తుండటంచేతనే అక్కడ పరిస్థితులు ఇటీవల మరింత పాడైనవని శ్రీ బార్కో అన్నారు.

బెల్జియం "దురాక్రమణ" జరిపిందనీ, దానిమీద భద్రతా సంఘంచర్య తీసుకోవాలనీ, సోవియట్ రష్యా ఈ సంఘటనను పేర్కొంటూకోరింది. రువాండా ఉరూండీ మీద బెల్జియం ధర్మకర్తృత్వాన్ని రద్దు పరచాలని కూడా అది కోరింది.

"పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం నిసిరే సోవియట్ ఫక్కీకి ఈ ఆరోపణ అనుగుణంగానే ఉన్నది" అని శ్రీ బార్కో అన్నారు.

బయటివారెవరూగాని కాంగోలో జోక్యం కల్గించుకొనరాదని సమితి చేసిఉన్న నిర్ణయాలను శ్రీ బార్కో జ్ఞాపకంచేస్తూ అమెరికా ఆ సూత్రానికి గట్టిగా కట్టుబడి ఉన్నదనీ, కాంగోలో సమితి కృషిని అమెరికా బలపరుస్తుందనీ అన్నారు.

బెల్జియమ్‌ను ఇప్పుడు సోవియట్ యూనియన్ ఎందుకని నిందిస్తున్నదో అదే సూత్రం మీద తాను కూడా జోక్యం కల్గించుకోకుండా ఉంటానని సోవియట్ యూనియన్ స్పష్టముగా ప్రకటనచేస్తే బాగుంటుందన్నారు అమెరికా ప్రతినిధి

కాని అందుకు భిన్నంగా సోవియట్ యూనియన్ కాంగోలోసమితి కృషికి అడ్డు తగులుతున్నది. సమితి కార్యదర్శి అదే పనిగా విమర్శిస్తున్నది. కాంగోలో సమితి ఖర్చులకు పైసా ఇవ్వనంటున్నది అని శ్రీ బార్కో అన్నారు.

శ్రీ బోయి భీమన్నకు సన్మానం

కర్నూలు, జనవరి 20

రాష్ట్ర సాహిత్యఅకాడమీసభ్యులు శ్రీ బోయి భీమన్నకు గత 17 న కర్నూలు జిల్లా హరిజన మహాసభ డోన్ లో జరిగినప్పుడు శ్రీ కె. ఇ. మాదన్న రు. 116 లతో గొప్ప సన్మానము చేశారు. శ్రీ యస్. కె. లింగం (ఎం.ఎల్.ఎ.) అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మాట్లాడుతూ శ్రీ భీమన్న సాహిత్యాన్ని, అతని మధుర కవిత్వాన్ని గురించి వివరించారు. శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం. పి.), శ్రీ ఎం. రాజారాం (ఎం ఎల్. ఎ.) యింకా తదితరులు శ్రీ భీమన్నను గురించి మాట్లాడారు.

శ్రీ కె. ఇ. మాదన్న సన్మాన ప్రశంసా పంచరత్నములను చదివి వినిపించారు. తర్వాత శ్రీ భీమన్న తనకిచ్చిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ "కూలిరాజు", "అంటరాని తనం"లోని మధుర కవిత్వాన్ని వినిపించారు. (మా వి.)

నేడే చూడండి! 1 వ సంయుక్త వారము నేడే చూడండి!
ఆనందముతో ఆనందముంది కాని ఆ త్యాగం కనిమందిని బ్రతికిస్తే
అదే లోకానికి మేలు అదే త్యాగి మేలు కలిగిస్తే
అదే ఆత్మార్పణ మౌతుంది
తెలుగు నీడలు
లో చూడండి.
నాగేశ్వరరావు, సావిత్రి, కేశవరావు, గిరిజ, రంగారావు
ఆటలు: 3-15, 6-00, 9-30.
దీపక్- హైదరాబాద్. ప్యారడైజ్- సికింద్రాబాద్. శ్రీనివాస్- వరంగల్.
—నవయుగ రిలీజ్.

నగర వార్తలు

ఇండో-పాక్-ముషాయిరా

ప్రముఖ ఉర్దూకవి జనాబ్ హబీబ్ తోక్ మలిహాబాది, పాకిస్తాన్ క్రికెటు క్రీడాజట్టు సభ్యులు హైద్రాబాదు రాక సందర్భంలో అతిథుల గౌరవించేందుకు యీనెల 23 రాత్రి ఇండో-పాక్ ముషాయిరా (కవి సమ్మేళనం) సరోజినీదేవి హాలులో యేర్పాటు చేయబడిందని తెలుస్తున్నది. ప్రముఖ సినీ తారా, నిగార్ సుల్తానా, ఆమె సోదరి నయాబ్ సుల్తానా యీ కార్యక్రమంలో పాల్గొంటారని భావించబడుచున్నది.

ప్రణాళికా సప్తాహం ముగింపు కార్యక్రమం

భారత ప్రణాళికా వారోత్సవ సందర్భములో ఆఖరురోజు కార్యక్రమము యీనెల 22 సాయంత్రము బరకత్‌పురా ఆంధ్రయువసమితిమండలిలో ఏర్పాటు చేయబడింది. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించి బహుమతులు పంచి పెడతారు.

ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్ డైరెక్టరు డా॥ ఎస్. వి. అయ్యర్ ప్రసంగిస్తారు.

అంతర్జాతీయ శాస్త్రీయ సలహా సంఘ

బొంబాయి, జనవరి 20

అంతర్జాతీయ శాస్త్రీయ సలహా సంఘ సమావేశము నిన్నఇచట అంతమైనది. బ్రాజిల్, కెనడా, ఫ్రాన్స్, ఇండియా, బ్రిటన్, రష్యా, అమెరికా దేశాలు సభ్యత్వముగల యీ సంఘ సమావేశములో రష్యా ప్రతినిధులు పాల్గొనలేదు. సంఘాధ్యక్షులు డాగ్ హామర్ షెల్డు సమావేశమునకు అధ్యక్షత వహించవలసి యుండెను. ఆయన రాజాలందుకు అంతర్జాతీయ సమితి ఆర్థిక, సాంఘిక విషయాల అండర్ సెక్రెటరి ఫిలిప్ డి సేన్స్ అధ్యక్షస్థానమలంకరించారు. ఈ సమావేశములో అణుశక్తిని శాంతి ప్రయోజనాలకై వినియోగించు విషయము చర్చించబడినది. వచ్చే మే నెలలో యీ సంఘ సమావేశము రోంనగరములో జరుగగలదు.

నెహ్రూకు నేపాల్ రాజు సందేశం

కొత్తఢిల్లీ, జన 20

నిన్న సాయంత్రం ఇక్కడికివచ్చిన నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టర్ తులసిగిరి నేపాల్ రాజు నుండి ప్రధాని నెహ్రూకు ప్రత్యేక సందేశాన్ని తెచ్చామని తెలిపారు. దానిని నేడు ప్రధాని నెహ్రూకు అందచేయగలమన్నారు. నేపాల్ ఇండియా సంబంధాలు ఏమీ చెడలేదని సవ్యంగానే ఉన్నాయని తెలిపారు.

ఒక సైక్లిస్టు మృతి

హైద్రాబాద్, జనవరి 20

బషీర్‌బాగ్ లో గాంధి మెడికల్ కాలేజివద్ద నిన్న ఒక సైక్లిస్టు అకస్మాత్తుగా చచ్చాడు. ఈతను పనినుండి తిరిగి వస్తున్నట్టున్నది. సైకిల్ కు టిఫిన్ బాక్స్ గూడ గలదు. వంట్లో అస్వస్థతగా అనిపించి సైకిల్ దిగిన వెంటనే అడ్డముపడ్డాడు. ఈతనికి వైద్యసహాయము అందేలోగా ప్రాణాలు పోయినవి. ఈతని పేరు ఇంకా తెలియరాలేదు.

ఖిలా షాపురం పంచాయతి ఎన్నికలు

జనగామ, జన 20

జనగామ తాలూకా ఖిలా షాపురం గ్రామ పంచాయతీకి యీ నెల 12న జరిగిన ఎన్నికలలో 8 స్థానాలు కాంగ్రెసుకు దక్కాయి. ఇందులో నాలుగు స్థానాలకు హరిజనులు ఎన్నికైనారు. 4 సీట్లకు జన సంఘ ప్రతినిధులు ఎన్నిక కావటం జరిగిందని తెలుస్తున్నది

ఢిల్లీ క్రికెట్ పోటీకై భారత క్రీడాకారులు

మద్రాస్, జన 20

ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఎన్నిక సంఘాధ్యక్షులు శ్రీ విజయ హజారే ఢిల్లీ టెస్టు పోటీకై 15 గురి పేర్లను నిన్న ఇచట ప్రకటించారు. ఈ 15 గురి నుండియే ఢిల్లీ పోటీకై జట్టు ఎన్నుకోబడుతుంది

శ్రీయుతులు ఎన్ కె కంట్రాక్టర్, ఎమ్. ఎల్. జయసింహ, వి. ఎల్. మంజ్రేకర్, పి. ఆర్. ఉమ్రిగర్, సి. జి. బోర్డే, మిల్టాసింగ్, బాపు నడ్కర్ణి, రమాకాంత్ దేశాయ్, కుందేరాం, ఇంద్రజిత్‌సింగ్, పి. పోద్దార్ అను వారల నుండి ఢిల్లీ పోటీకి ఒక రోజుముందు ఫిబ్రవరి 7 న ఢిల్లీలోనే జట్టు ఎన్నుకోబడును.

నైరోబీలో భారతభీమాకార్పొరేషన్

నూతన భవనమునకు కీకియానో ప్రారంభోత్సవం

నైరోబి, జనవరి 20

భారత జీవిత భీమాకార్పొరేషన్ నూతన కేంద్ర భవనానికి కెన్యా వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ జె. జి. కియానో నిన్న ఇచట ప్రారంభోత్సవము చేశారు.

2,10,000 పౌండ్ల స్టెర్లింగ్ వ్యయముతో 10 అంతస్థుల ఎత్తు నిర్మింపబడిన "టవన్ భారతి" 115 అడుగుల ఎత్తు ఉంది. నైరోబిలో ఇంత పెద్ద భవనము మరొకటి లేదు.

తగు వృద్ధి సాధించిన కెన్యావంటి దేశాలు భారతదేశమునుండి నేర్చుకోదగింది ఎంతో ఉందని ప్రస్తుత భవనం కేన్యా, భారతదేశముల మధ్య స్నేహచిహ్నముగా వెలయగలదని శ్రీ కియానో అన్నారు.

పారిశ్రామిక క్షేత్రములు దేశాభివృద్ధికి గట్టిపునాదులు

శ్రీ మనూభాయిషా స్పష్టీకరణ

గ్వాలియర్, జనవరి 20

పారిశ్రామిక క్షేత్రములను స్థాపించుట దేశమను పారిశ్రామిక దేశముగా మార్చుటకు వెలకట్టబడిన ప్రాంతాల సభివృద్ధి చేయుటకు మంచి పునాది కాగలదని మొన్న సాయంత్రము గ్వాలియర్ పారిశ్రామిక క్షేత్రమును ప్రారంభిస్తూ కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయిషా అభిప్రాయ పడ్డారు

బీద, ధనిక వర్గాలకు సన్నిహిత సంబంధాలు కలిగించుటకు పారిశ్రామిక రంగాలు తోడ్పడు యని ప్రభుత్వము భారి, లఘుపరిశ్రమలను అభివృద్ధి చేయుటకు దోహద మివ్వగలదని శ్రీ షా వెల్లడించారు.

గృహ పరిశ్రమలలో అగ్గిపెట్టెలు ఉత్పత్తి

హైద్రాబాద్, జనవరి 20

ఖాదీ గ్రామపరిశ్రమల సంఘము ఆంధ్రప్రదేశ్ లో గృహపరిశ్రమగా అగ్గిపెట్టెల పరిశ్రమను వెలకొల్పాలనే ఉద్దేశ్యములో ఉన్న 15 సహకార సంస్థలలోను 8 సంస్థలను ఎన్నుకొని వానిద్వారా ప్రయోగాత్మకంగా కృషిని సాగించాలని నిశ్చయించింది

అదనముగా మరొక కొత్త సహకార సంస్థను ఏర్పాటుచేసి 1959-60 లో ప్రయోగాత్మకముగా పనిచేయు సంస్థలలో చేర్చింది. ప్రస్తుతము ఉన్న సంస్థలలో సగటున రోజుకు 10 నుంచి 15 గ్రోసుల వరకు అగ్గిపెట్టెలు ఉత్పత్తి అవుతున్నాయి. అగ్గిపెట్టెల కుటీర పరిశ్రమశాఖకు చెందిన కమీషన్ ఆర్గనైజరు ఈపరిశ్రమలపై ఆజమాయిషీ పర్యవేక్షణాధికారాలు కలిగి వుంటాడని తెలుస్తున్నది.

భూమికి విలువ కట్టుట తగదు

ఆచార్య భావే విజ్ఞప్తి

అలిగంజ్ (మాంఘయిర్) జన 20,

ప్రజలు భూమితో కలిగియున్న సంబంధమును బలహీనపరచుట తన అభిమతము కాదని, అట్టి సంబంధమును ప్రజలు క్షీణించకుండా చూసుకొని భూమి లేనివారికి కూడ అట్టి అభిప్రాయమే కలిగించుటకు ప్రయత్నించాలని. ప్రస్తుతం భూమి వ్యక్తిగత సంబంధాలు కలిగియుంది కాని తాను సాంఘిక సంబంధాలు కలిగియుండాలని కాంక్షిస్తున్నానని ఆచార్య వినోబాభావే నిన్న ఇచట ఒక బహిరంగ సభలో మాట్లాడుచు అన్నారు.

ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో భూమి విలువనుబట్టి గణింపబడుతుంది. నేల మాతతో సమానమైంది పైసా పిశాచ సమానం. రెంటికి సామ్యమే లేదు. అందుచేత భూమి ద్రవ్య విలువనుబట్టి గణింపకూడదు" అని ఆచార్య భావే కోరారు.

విద్యార్థికి కత్తిపోటు గాయాలు

జబల్‌పూర్, జనవరి 20

మహాకౌసల్ మహా విద్యాలయ బదవ సంవత్సరపు విద్యార్థి దిలీప్ కుమార్ అంచల్‌ను గతరాత్రి ఎవరో కత్తితో పొడిచారు. ఈసందర్భంగా పోలీసులు ముగ్గురిని అరెస్టుచేశారు.

పంజాబ్ మూడవ ప్రణాళిక

చండిఘర్, జన 20

మూడవప్రణాళిక తొలిసంవత్సరం వివిధప్రణాళికా స్కీములకై రు. 39 కోట్లు పంజాబ్ ప్రభుత్వం ప్రత్యేకించినది.

వంద చేతిగడియారాల స్వాధీనం

సూరత్, జనవరి 20

రు. 13 వేల విలువచేసే వందచేతిగడియారాలు భారతదేశానికి దొంగచాటుగా చేర్చబడినవి ఇక్కడ పోలీసులచే స్వాధీనంచేసుకోబడినవి. ఈసందర్భంగా ఒకరు అరెస్టుచేయబడినారు.

ఫ్యాక్టరీల ఉత్పత్తిపై పరిమితి సడలింపు

న్యూఢిల్లీ, జన 20

పరిమితమునకన్నా హెచ్చు ఉత్పత్తిని చేయుటకు ఫ్యాక్టరీలనను మతించ భారతప్రభుత్వం నిర్ణయించింది. ఐతే యీ అధికోత్పత్తి వాటికి కేటాయించబడిన విదేశీ మారకమును దాటరాదు. ఫ్యాక్టరీలందలి ఉత్పత్తిని అధికతరం చేయనుద్దేశంతో యీ చర్య తీసుకొన్నట్లు ఒక అధికారి తెల్పారు. ఉత్పత్తి పరిమితస్థాయిని దాటినప్పుడు ఫ్యాక్టరీ యజమానులావిషయమును కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వమునకు తెలియబరచవలసి యుంటుందని పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది.

హిందూమహాసముద్రములో ఉదజని బాంబు ప్రయోగం

సిలోన్‌లో తీవ్ర వ్యతిరేకత

కొలంబో, జన 20

హిందూ మహాసముద్రమందలి కర్గ్యూలెన్ ద్వీపముపై ఉదజని బాంబును ప్రయోగించుటకు ఫ్రెంచి నిర్ణయించిందను వార్త నిన్న సిలోన్ లో మిక్కిలి విమర్శింపబడింది. రాజకీయపక్షముల యొక్కయు, మత సంస్థల యొక్కయు నాయకులు తమ తీవ్ర వ్యతిరేకతనుప్రదర్శించి ఫ్రెంచి వారిని హెచ్చరించాలని సిలోన్ ప్రభుత్వము నభ్యర్థించారు. సిలోన్ మాజీ ప్రధానమంత్రి తదితరనాయకులంతా తీవ్రంగా విమర్శించారు.

భారత జాతీయ కాంగ్రెస్

జనవరి 80 నుండి వారము రోజులపాటు వేడుకలు

హైద్రాబాద్, జనవరి 20

ఈనెల 30 వ తేదీనుండి వారం రోజులపాటు దేశ వ్యాప్తంగా భారత జాతీయ కాంగ్రెస్ 75 వ సంవత్సరాన్ని జరుపుకుంటుంది. కాంగ్రెస్ 1885 డిసెంబర్ 28వ తేదీన స్థాపించబడినది. ప్రతి పి.సి.సి. ఈసందర్భంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పరచుకొని ఈవారోత్సవాన్ని జరుపగలదు. కాంగ్రెస్ సాధించనది సాధించబోయేది ప్రజలకు వివరింపబడగలదు.

అంతర్జాతీయ పర్యవేక్షకసంఘ పునరుద్ధరణ

లండన్, జనవరి 20

లావోస్‌నకు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘమును పునరుద్ధరించు నిమిత్తము బ్రిటన్, అమెరికాదేశాలు వాషింగ్‌టన్‌లో జరిపిన చర్చలు ఫలవంతమైనట్లు నిన్నిటచ అధికార వర్గాలద్వారా తెలిసింది.

దక్షిణాఫ్రికా రిపబ్లిక్

మే 31 న అవతరణ

కేప్‌టౌన్, జనవరి 20

లండన్‌లో వచ్చే మార్చిలో కామన్ వెల్తు దేశాల ప్రధానులు సమావేశమైనప్పుడు మే 31న దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌గా మారిన తర్వాత కామన్ వెల్తులో ఉండదలుస్తున్నట్లు తాము తెలుపగలమని దక్షిణాఫ్రికా ప్రధాని వర్‌వోర్డు తెలిపాడు,

న్యూయార్కు పత్తి
న్యూయార్కు జనవరి 21
ప్రారంభం 32-00
ముగింపు 32-07

అమ్మకమునకు
1. గగన్ మహల్ సినిమాటు రోడ్ వద్ద మునిసిపాలిటీచేశాంక్షన్ కాబడిన 400 నుండి 600 చ. గజములు వైశాల్యంగల 7 ప్లాట్లు.
2. హిమాయత్‌నగర్ రోడ్ లోని లిబర్టీ సినిమావద్ద మునిసిపాలిటీచే శాంక్షన్ కాబడిన 500 నుండి 900 చ. గ. వైశాల్యంగల 3 ప్లాట్లు.
3. బంజారాహిల్స్ ప్రక్కన గల ఫస్టులాన్సర్ రోడ్డువద్ద 8 ఎకరములు వైశాల్యంగల పెద్ద ప్లాటుగలదు రాతి స్పష్టయర్లకు కాలనీలను నిర్మించు వారలకు యిదొక సువర్ణావకాశము
4. హైద్రాబాద్ లింగంపల్లి మెయిన్‌రోడ్‌కు 8వ మైలువద్ద 180 ఎకరాలభూమి గలదు.
సంప్రదించండి:
ది రాయల్ ఆక్షనీర్స్ (రిజిస్టర్డు)
సెంట్రల్ బ్యాంకు బిల్డింగ్స్, సుల్తాన్ బజార్ హైద్రాబాద్.
A. A. ఫోన్: 4544

చదవండి! చందా కట్టండి!!
సోవియట్ భూమి
(SOVIET LAND)
నూతన సంవత్సర సందర్భంలో చందాదార్లకు తగ్గింపు రేట్లు.
వివిధ రంగుల క్యాలెండరు ఉచిత బహుమతి
(1961 జనవరి 1 నుంచి జనవరి 31 వరకు మాత్రమే)
మామూలుగా చందా రేట్లు:

	భారతీయ భాషలలో	ఇంగ్లీషు
సంవత్సర చందా:	రూ. 5-00	రూ. 6-00
విడి కాపీ:	0-25	0 40

ప్రత్యేక తగ్గింపు

	సంవత్సర చందా	2 సం॥	3 సం॥ లు
భారతీయ భాషలు	రూ. 4-00	రూ. 7-00	రూ. 10-00
ఇంగ్లీషు	రూ. 5-00	రూ. 9-00	రూ. 18-00

-: సంప్రదించండి :-
పీపుల్స్ బుక్ హౌస్: జవహర్ లాల్ నెహ్రూ రోడ్, మురళీధర్ బాగ్ ఎదుట, హైద్రాబాద్-1.
స్టాలు: అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము అజంతా గేటు వద్ద, ముఖరంజాహి రోడ్, హైద్రాబాద్.
ఈ సదవకాశము ఉపయోగించుకొనండి.

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్
H.O. మచిలీపట్నము
హైద్రాబాదు ఎగ్జిబిషన్ లో మా ఆఫీసు పనిచేయుచున్నదని తెలుపుట కెంతయో సంతసించుచున్నాము.
-: పనిచేయు కాలము :-
ఉదయము 10-30 నుండి 12-00 గం॥ వరకు.
సాయంత్రము 4-30 నుండి 9 30 గం॥ వరకు.

మీ ఫొటోతో కూడిన క్యాలెండరును మీరు బహుమానముగా పొందారా! లేని యెడల
వెంటనే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలోని
మా స్టాల్ లో ఒక
ఐస్ ఫెస్ యోస్
గ్రైప్ వాటరునుకొని పొందండి.
(A. A.)

Edited Printed and Published by N. Narotham Reddy M. A for the Golkonda Publicaiton Limited for the Golkonda Printing Press H/Derabad A. P.